నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com



హైదరాబాద్ ఆదివారం 8-11-2020 RNI No.52865/93·Postal No\.H/SD/258/2018-2020 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :27 సంచిక:83 పేజీలు:4 వెల: రూ.1/-

కరోనా వేళ ఇస్రో అద్భుత ప్రతిభ

దిగ్విజయంగా ప్రయోగించిన పీఎస్ఎల్వీ సీ49 రాకెట్
నింగిలోకి దూసుకెళ్లిన పది ఉపగ్రహాలు
ప్రయోగం విజయవంతం అయ్యిందన్న ఇస్రో ఛైర్మన్
త్వరలోనే మరో నాలుగు ప్రయోగాలు ఉంటాయని వెల్లడి

శ్రీహరికోట,నవంబర్7(ఆర్ఎన్ఎ): కరోనా మహమ్మారి నేపథ్యంలో.. అంతరిక్ష పరిశోధనలు నిర్వహించడం అసాధ్యం. కానీ ఆ అద్భుతాన్ని ఇస్రో తన ఖాతాలో వేసుకున్నది. అంతరిక్ష పరిశోధనల్లో వర్క్ ఫ్రమ్ హోమ్ కుదరదు, కానీ అద్వితీయంగా, అసాధారణ రీతిలో ఇస్రో .. పీఎస్ఎల్వీ సీ49 రాకెట్‌ను దిగ్విజయంగా ప్రయోగించింది. శనివారం ఇస్రో శాస్త్రవేత్తలు విజయవంతంగా పది ఉపగ్రహాలను కక్ష్యలోకి ప్రవేశపెట్టారు. పీఎస్ఎల్వీ సీ49 రాకెట్ ద్వారా ఈ శాటిలైట్లను ప్రయోగించారు. 575 కిలోమీటర్ల దూరంలో ఉన్న కక్ష్యలోకి శాటిలైట్లను ప్రవేశపెట్టారు. ఇస్రోకు చెందిన ఇక్షా-01తో పాటు విదేశాలకు చెందిన 9 ఉపగ్రహాలను ప్రయోగించారు. శ్రీహరికోట పరీక్షా కేంద్రం నుంచి మధ్యాహ్నం 3.10 నిమిషాలకు పీఎస్ఎల్వీ సీ49 రాకెట్ నింగికి ఎగిరింది.

ఈ రాకెట్‌తో ఈఓఎస్-1 శాటిలైట్‌తో పాటు మరో 9 కస్టమర్ శాటిలైట్లు నింగిలోకి దూసుకువెళ్లాయి. పీఎస్ 1 పర్ఫార్మెన్స్ నార్మల్‌గా సాగింది. పీఎస్2 కూడా నార్మల్‌గా కొనసాగింది. పేలోడ్ ఫేరింగ్ కూడా అనుకున్నట్లే సపరేట్ అయ్యింది. పీఎస్ఎల్వీ బరువు 290 టన్నులు. అన్ని దశలు అనుకున్న రీతిలో పూర్తి అయ్యాయి. తొమ్మిది ఉపగ్రహాల్లో అమెరికా, లగ్జంబర్గ్, లుథివేనియా దేశాలకు చెందిన ఉన్నాయి.

అమెరికాకు చెందిన లీమర్ ఉపగ్రహాలను.. మల్టీ మిషన్ రిమోట్ సెన్సింగ్ కోసం వినియోగించనున్నారు. లగ్జంబర్గ్‌కు చెందిన శాటిలైట్లను మారిటైమ్ అప్లికేషన్ల కోసం వాడనున్నారు. టెక్నాలజీ డెమానిస్ట్రేషన్ కోసం లుథివేనియా ఉపగ్రహాలు వినియోగించనున్నట్లు ఇస్రో శాస్త్రవేత్తలు తెలిపారు. ఉదయం పీఎస్2 రెండవ దశలో ఆక్సిడైజర్ ఫిల్లింగ్ పక్రియను ప్రారంభించారు. ఎర్త్ అబ్జర్వేషన్ శాటిలైట్ ఇక్షా-01తో.. వ్యవసాయం, అటవీ, డిజాస్టర్ మేనేజ్మెంట్ అప్లికేషన్లు పరిశీలించనున్నారు. న్యూ స్పేస్ ఇండియా లిమిటెడ్ తో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం కస్టమర్ శాటిలైట్లను ప్రయోగించారు. అయితే కరోనా నేపథ్యంలో శ్రీహరికోటలో కఠిన ఆంక్షలు అమలు చేశారు. మీడియాకు ఆహ్వానం లేదు. లాంచ్ వ్యూవింగ్ గ్యాలరీని మూసివేశారు. శ్రీహరికోటలోని షార్‌లో ఉన్న మొదటి ప్రయోగ వేదిక నుంచి ఒక స్వదేశీ, 9 విదేశీ ఉపగ్రహాలతో



పీఎస్ఎల్వీ-సీ49 రాకెట్‌ను ప్రయోగించారు. ఈ రాకెట్ ద్వారా మన దేశానికి చెందిన భూ పరిశీలన ఉపగ్రహం ఈవోఎస్-01తో పాటు అమెరికా, లక్సెంబర్గ్ దేశాలకు చెందిన

ఉపగ్రహాలు నాలుగు చొప్పున, లిథువేనియా దేశానికి చెందిన ఒక ఉపగ్రహాన్ని నిర్ణీత కక్ష్యల్లో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఇస్రో చైర్మన్ శివన్ మాట్లాడుతూ కోవిడ్ కారణంగా విలువైన కాలాన్ని నష్టపోయామన్నారు. శ్రీహరికోట షార్‌లోని మొదటి ప్రయోగ వేదిక నుంచి ఒక స్వదేశీ, 9 విదేశీ ఉపగ్రహాలతో పీఎస్ఎల్వీ-సీ49 రాకెట్‌ను ప్రయోగించారు. అన్ని ఉపగ్రహాలను నిర్ణీత కక్ష్యల్లో ప్రవేవపెట్టిన తర్వాత షార్ కేంద్రంలో శాస్త్రవేత్తలు నంబరాల్లో మునిగిపోయారు. ఒకరినొకరు అభినందించుకుంటూ.. ఉత్సాహంగా గడిపారు.. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలను ఉద్దేశించి ప్రసంగించిన ఇస్రో చైర్మన్.. ఈ ప్రయోగం విజయవంతం అయినట్టు ప్రకటించారు. 10 ఉపగ్రహాలను కక్ష్యలోకి ప్రవేశపెట్టాం అని ఆనందాన్ని వ్యక్తం చేశారు... ఇక, కోవిడ్ కారణంగా విలువైన కాలాన్ని నష్టపోయామన్న ఇస్రో చైర్మన్... తక్కువ మంది సిబ్బందితో పీఎస్ఎల్వీ సీ-49 ప్రయోగం చేపట్టినట్టు వెల్లడించారు. మరో నాలుగు

ప్రయోగాలు త్వరలోనే ఉంటాయని ప్రకటించారు. పీఎస్ఎల్వీ-సీ50, జీఎస్ఎల్వీ ఎఫ్ 10లను త్వరలోనే ప్రయోగిస్తామని వెల్లడించారు.

వేస్ట్ మేనేజ్‌మెంట్‌లో జిహెచ్ఎంసి గ్రేట్

వ్యర్థాల నుంచి సంపదను సృష్టిస్తున్నాం
జీడిమెట్లలో రీసైక్లింగ్ ప్లాంట్ ప్రారంభోత్సవంలో మంత్రి కెటిఆర్

హైదరాబాద్,నవంబర్7(ఆర్ఎన్ఎ): వ్యర్థాల నుంచి సంపద సృష్టించడం మంచి

భవన నిర్మాణాల వ్యర్థాలతో జీడిమెట్లలో ఏర్పాటు చేసిన రీ సైక్లింగ్ ప్లాంట్‌ను ప్రారంభించిన మంత్రి కెటిఆర్. చిత్రంలో మంత్రి మల్లారెడ్డి తదితరులు ఉన్నారు.

పరిణామం అని, ఈ విషయంలో హైదరా బాద్ ఆదర్శంగా నిలుస్తుందని ఐటీ, పుర పాలక శాఖ మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. జీడిమెట్లలో భవన నిర్మాణ వ్యర్థాల రీసైక్లింగ్ ప్లాంట్‌ను మంత్రి మల్లారెడ్డితో కలిసి మంత్రి కెటిఆర్ శనివారం ఉదయం ప్రారంభించారు. అత్యాధునిక టెక్నాలజీతో దీన్ని నిర్మించారు. దీని పరిసరాల్లో ఉండేవారికి ఎలాంటి ఇబ్బందులు ఉండవు. సాలిడ్ వేస్ట్ విషయంలో జీహెచ్ఎంసీ చాలా చర్యలు తీసుకుంటుంది. జవహర్ నగర్‌కు రోజుకు 6 వేల టన్నుల చెత్తను తరలించి ప్రాసెస్ చేస్తున్నామని తెలిపారు. నగరంలో 2 వేల ఎంఎల్‌డీల సివరేజ్, డ్రైనేజీ ఉత్పత్తి అవుతుంటే.. 41 శాతాన్ని ఎస్టీపీల ద్వారా శుద్ధి చేసి మూసీలోకి వదులుతున్నాం. ఎస్టీ పీల సంఖ్యను పెంచుతున్నామని తెలిపారు. సీ అండ్ డీ ప్లాంట్ ద్వారా బయాలజిక్ వేస్ట్ అంటే జీవ వ్యర్థాలను పీసీబీ నిబంధనల ప్రకారం.. డిస్పోజ్ చేస్తున్నాం. హాస్పిటల్, నర్సింగ్ హోంలలో ఉత్పత్తి అయ్యే బయోమెడికల్ వేస్ట్‌ను శాస్త్రీయంగా డిస్పోజ్ చేస్తున్నామని మంత్రి చెప్పారు. ప్రతి మున్సిపాలిటీలో మానవ వ్యర్థాలను శుద్ధి చేసే ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ వ్యర్థాల వల్ల ప్రజలకు, పర్యావరణానికి హానికరం కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. ప్రజల ఆరోగ్యం, భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని పాలసీలు తీసుకువస్తున్నాం. కాంప్రహెన్సివ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ పాలసీని కూడా త్వరలో విడుదల చేయబోతున్నాం. క్లీన్ టెక్నాలజీలో తెలంగాణ అగ్రభాగాన ఉండాలనే సంకల్పంతో ముందుకెళ్తున్నాం. స్వచ్ఛ తెలంగాణను తయారు చేయడమే లక్ష్యం. అందుకనుగుణంగా ముందుకెళ్తున్నాం. చెత్తను ఎక్కడి పడితే అక్కడ వేయొద్దు.. ప్రజలు సహకరించాలి. దీంతో భవిష్యత్ తరాలకు మెరుగైన హైదరాబాద్‌ను ఇచ్చిన వాళ్లం అవుతామని మంత్రి కేటీఆర్ తెలిపారు. హైదరాబాద్‌లో రోజుకు 2వేల టన్నుల భవన నిర్మణా వ్యర్థాలు వస్తున్నాయని, చెత్త నుంచి సంపద సృష్టించడం మంచి కాన్సెప్ట్ అని మంత్రి పేర్కొన్నారు. త్వరలోనే మరో రెండు ప్లాంట్లను కూడా ప్రారంభిస్తాం అని తెలిపారు. మున్సిపల్ వెస్ట్ మేనేజ్‌మెంట్‌లో జీహెచ్ఎంసీ అద్భుతంగా పనిచేస్తున్నారని కొనియాడారు. వ్యర్థాలు ప్రజలకు హానికరంగా మారకుండా చర్యలు తీసుకుంటామని, ఇందుకు ప్రజలు కూడా సహకరించాలని పేర్కొన్నారు. చెత్తని ఎక్కడ పడితే అక్కడ వేయవద్దని, చెత్త తరలింపునకు 180012007669 టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేయర్ బొంతు రామ్మోహన్‌తో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

రూ. 10 కోట్లతో 500 టీపీడీ సామర్థ్యం కలిగిన రీసైక్లింగ్ ప్లాంట్‌ను బల్దియా నిర్మించింది. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. హైదం¬బాద్ అందాన్ని చెడగొట్టే విధంగా చెత్తకుప్పలు పేరుకుపోతున్నాయి. దీన్ని దృష్టిలో ఉంచుకుని ఆ వ్యర్థాలను తొలగించేందుకు బల్దియా శ్రీకారం చుట్టింది. ఆ పక్రియలో భాగంగానే రూ. 10 కోట్లతో కన్‌స్ట్రక్షన్ అండ్ డిమాలిషింగ్ ప్లాంట్‌ను జీడిమెట్లలో ఏర్పాటు చేశామని తెలిపారు. సంక్రాంతి పండుగ రోజు ఎల్బీనగర్ ఫతుల్లాగూడలో మరో సీ అండ్ డీ ప్లాంట్‌ను ప్రారంభిస్తామన్నారు. వీటితో పాటు రాబోయే రోజుల్లో నగరానికి తూర్పు, పశ్చిమ దిశల్లో కూడా మరో రెండు ప్లాంట్లను ఏర్పాటు చేస్తామని మంత్రి చెప్పారు. జీవన ప్రమాణాలు మెరుగయ్యేందుకు ఈ ప్లాంట్లు దోహదం చేస్తాయని నమ్ముతున్నానని తెలిపారు. దక్షిణ భారతదేశంలోనే ఇది అతిపెద్ద ప్లాంట్ అని మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. దేశంలో ఇది ఐదో ప్లాంట్ అని తెలిపారు.

చరిత్రలో నేటినిజం



కం॥ భళిరాలక - బహుమఖ ప్రతి
భాశాలక సేవ జేయ - పరవశుడగు చున
కేశవుడు గురియు సతత
మ్మశిస్సుల" లాలకృష్ణ అద్వానీపై !!

(నవంబర్ 8 లాల్‌కృష్ణ అద్వానీ జననం...)

-రాధశ్రీ

సెల్: 9494481210

మధ్యప్రదేశ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

మినీ ట్రక్కు బోల్తాపడి నలుగురు దుర్మరణం

భోపాల్,నవంబర్7(ఆర్ఎన్ఎ): మధ్యప్రదేశ్ రాష్ట్రం సింగ్రౌలి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఓ మినీ ట్రక్కు బోల్తాపడి నలుగురు మృతిచెందారు.

మరో 15 మంది తీవ్రంగా గాయడ్డారు. జిల్లా కేంద్రానికి 60 కిలోమీటర్ల దూరంలో సరాయ్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని భలైయా టోలా గ్రామం వద్ద శనివారం తెల్లవారుజామున రెండు గంటలకు ఈ ప్రమాదం చోటుచేసుకుంది. లంఘడోల్ గ్రామానికి చెందిన కొంతమంది సమీప గ్రామంలో జరిగిన ఓ కార్యక్రమానికి హాజరై తిరిగి వస్తుండగా ప్రమాదం జరిగింది. ప్రమాదానికి సంబంధించిన సమాచారం అందినవెంటనే పోలీసులు హుటాహుటిన ఘటనా ప్రాంతానికి చేరుకున్నారు. క్షతగాత్రులను ప్రథమ చికిత్స అనంతరం సింగ్రౌలి ఆస్పత్రికి తరలించారు. మృతదేహాలను పోస్టుమార్టం కోసం పంపించారు. క్షతగాత్రుల్లో 10 మంది పరిస్థితి విషమంగా ఉందని పోలీసులు వెల్లడించారు. కాగా, జిల్లా కలెక్టర్ రాజీవ్ రంజన్ మీనా, జిల్లా ఎస్పీ వీరేంద్ర కుమార్ సింగ్ ఘటనా ప్రాంతాన్ని సందర్శించారు. అనంతరం ఆస్పత్రికి వెళ్లి క్షతగాత్రులను పరామర్శించారు.

దక్కన్ సిమెంట్స్ 25 లక్షల సాయం

హైదరాబాద్,నవంబర్7(ఆర్ఎన్ఎ): ముఖ్యమంత్రి సహాయ నిధికి దక్కన్ సిమెంట్స్ లిమిటెడ్ రూ. 25లక్షల విరాళం ప్రకటించింది. ఈ మేరకు కంపెనీ డైరెక్టర్ ఎస్ వెంకటేశర్లు, కార్పొరేట్ సర్వీసెస్ మేనేజర్ అనిరుధ్ చెక్కును శనివారం బీఆర్‌కేఆర్ భవన్‌లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్‌కు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ సెక్రెటరీ జయేశ్ రంజన్, ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శిరోనాల్డ్ రోజ్ ఉన్నారు.

గురుకు వస్తున్న డబుల్ డెక్కర్ల షాన్

మళ్లీ నడిపే ఆలోచన పరిశీలిస్తామన్న కెటిఆర్
నెటిజన్ ప్రశ్నకు మంత్రి పువ్వాడకు తెలిపిన మంత్రి

హైదరాబాద్,నవంబర్7 (ఆర్ఎన్ఎ): ఒకప్పుడు భాగ్యనగరంలో డబుల్ డెక్కర్ బస్సులు షాన్‌గా ఉండేవి. నగరానికి అవి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అయితే కాలక్రమేణా అవి కనుమరుగయ్యాయి. తాజాగా షాకీర్ హుస్సేన్ అనే వ్యక్తి డబుల్ డెక్కర్ బస్సులను గుర్తు చేస్తూ మంత్రి కేటీఆర్‌కు ట్యాగ్ చేయడంతో వాటిపై మళ్లీ చర్చ మొదలైంది. ఒకప్పుడు జూపార్క్ నుంచి హైకోర్టు, అఫ్జల్‌గంజ్, అబిడ్స్, హుస్సేన్ సాగర్, రాణిగంజ్ మీదుగా సికింద్రాబాద్ వరకు బస్సులు తిరిగేవని, ఇప్పుడు మళ్లీ అలాంటి డబుల్ డెక్కర్ బస్సులను ప్రయాణికులు లేదా టూరిస్టుల కోసం తీసుకురావాలని కేటీఆర్‌ను కోరుతూ ట్వీట్ చేశారు.

దీనిపై స్పందించిన కేటీఆర్.. తాను అబిడ్స్‌లోని సెయింట్ జార్జ్ గ్రామర్ స్కూల్లో చదువుకునే రోజుల్లో ఆ దారిగుండా వెళ్తున్నప్పుడు డబుల్ డెక్కర్ బస్సులు కనిపించేవని, వాటి జ్ఞాపకాలు గుర్తుకు వస్తున్నాయని తెలిపారు. అయితే ఆ బస్సులను ఎందుకు పూర్తిగా ఆపేశారో తనకు తెలియదని, మళ్లీ హైదారాబాద్ రోడ్లపైకి డబుల్ డెక్కర్ బస్సులను తీసుకొచ్చే అవకాశం? ఏమైనా ఉందా అని రవాణా రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌ను కేటీఆర్ అడిగారు. దీనిపై సాధ్యాసాధ్యాలను పరిశీలించాల్సిందిగా కేటీఆర్ సూచించారు.

కేంద్ర ప్రధాన సమాచార కమిషనర్‌గా యశ్వర్ధన్ కుమార్‌తో ప్రమాణం చేయించిన రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్

ప్రధాన సమాచార కమిషనర్‌గా యశ్వర్ధన్ కుమార్

ప్రమాణం చేయించిన రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్

న్యూఢిల్లీ,నవంబర్7(ఆర్ఎన్ఎ): కేంద్ర ప్రధాన సమాచార కమిషనర్ (సీఐసీ)గా యశ్వర్ధన్ కుమార్ సిన్హా శనివారం ప్రమాణస్వీకారం చేశారు. రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు.

ఆగస్ట్ 26న బిమల్ జుల్కా పదవీకాలం ముగిసింది. అప్పటి నుంచి రెండు నెలలుగా పోస్టు ఖాళీగా ఉండగా.. సిన్హాను సీఐసీగా ప్యానెల్ కమిటీ నియమించింది. మాజీ దౌత్యవేత్త అయిన సిన్హా 2019 జనవరి 1న సమాచార కమిషనర్‌గా చేరారు. యునైటెడ్ కింగ్‌డమ్, శ్రీలంకలో భారత హైకమిషనర్‌గా ఆయన పని చేశారు. 62 ఏళ్ల యశ్వర్ధన్ సిన్హా సీఐసీగా మూడేళ్లపాటు సేవలందించనున్నారు. సాధారణంగా సీఐసీ, సమాచార కమిషనర్ల పదవీకాలం ఐదేళ్లపాటు ఉంటుంది.

65 ఏళ్లు వచ్చే వరకు మాత్రమే పదవిలో కొనసాగే అవకాశం ఉంటుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్యానెల్‌లో లోక్‌సభలో కాంగ్రెస్ నేత అధీర్ రంజన్ చౌదరి, హోంమంత్రి అమిత్‌షా సభ్యులుగా ఉన్న ప్యానెల్ సిన్హాను ప్రధాన సమాచార కమిషనర్‌గా నియమించింది. సిన్హాతో పాటు, ప్యానెల్‌లో షార్ట్ లిస్టెడ్ జర్నలిస్ట్ ఉదయ్ మహూర్కర్, మాజీ కార్మిక కార్యదర్శి హీరా లాల్ సమారియా, మాజీ డిప్యూటీ కంప్ట్రోలర్, ఆడిటర్ జనరల్ సరోజ్ పున్హానీలను సమాచార కమిషనర్లుగా నియమించినట్లు అధికారులు తెలిపారు. ముగ్గురు అధికారులతో సిన్హా ప్రమాణ స్వీకారం చేయించనున్నారు. మహూర్కర్, సమారియా, పున్హానీ చేరికతో సమాచార కమిషనర్ల సంఖ్య ఏడుకు చేరింది.

కోవిడ్‌తో ప్రపంచంలో అనేక మార్పులు

వైరస్ మనకు ఎన్నో పాఠాలు నేర్పింది
టెక్నాలజీతో పైచేయిగా మారింది
సరికొత్త ఆవిష్కరణలో యువత ముందుండాలి
ఐఐటీ 51వ వార్షిక సదస్సులో ప్రధాని మోదీ

న్యూఢిల్లీ,నవంబర్7(ఆర్ఎన్ఎ): కొవిడ్ మహమ్మారి తర్వాత ప్రపంచంలో చాలా మార్పులు చోటుచేసు కుంటున్నాయని, అందులో సాంకేతికత కీలక పాత్ర పోషిస్తోందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ తెలిపారు. సాంకేతికత పైచేయి సాధిస్తుంద్నారు. కొవిడ్ వైరస్ మనకు ఎన్నో పాఠాలు నేర్పిందని అన్నారు. దిల్లీలో జరుగుతున్న ఐఐటీ 51వ వార్షిక సదస్సులో ప్రధాని మోదీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఐఐటీ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రపంచీకరణ ఎంత ప్రాముఖ్యమో కరోనా తెలియజేసిందని, అయితే అదే సమయంలో స్వావలంబన కూడా ముఖ్యమేనన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో టెక్నాలజీ మన జీవన విధానంలో ముఖ్య పాత్ర పోషిస్తోంది. ఎన్నో మార్పులు చోటుచేసు కున్నాయి. వర్చువల్ రియాల్టీ అనేది ఇప్పుడు వాస్తవంలోకి వచ్చింది. సాంకేతికత వల్ల చివరి వ్యక్తికి కూడా సేవలు అందుతున్నాయి. అవినీతికి ఆస్కారం తగ్గిందని మోదీ తెలిపారు. యువ వ్యాపారవేత్తలకు అవకాశాలు కల్పించేందుకు భారత్ ఎప్పుడూ కట్టుబడి ఉంటుందని మోదీ ఈ సందర్భంగా తెలిపారు. ఆత్మ నిర్భర్ భారత్ అలాంటిదేనని, దీని వల్ల యువత ఎన్నో ఆవిష్కరణలు చేపట్టొచ్చని అన్నారు. యువతకు సులభతర వ్యాపార అవకాశాలు కల్పిస్తున్నామని, తద్వారా వారు తమ సృజనాత్మకత, నైపుణ్యాలతో కోట్లాది మంది భారతీయుల జీవనవిధానాన్ని సులభతరం చేయాలన్నారు. 'బహుళజన అవసరాలపై ఆవిష్కరణలు చేయండి.. నాణ్యతపై దృష్టిపెట్టండి.. ఎన్నడూ రాజీ పడొద్దు..'

అంటూ మోదీ విద్యార్థులకు పిలుపునిచ్చారు. మీ ఆవిష్కరణలతో భారత ఉత్పత్తులకు ప్రపంచ స్థాయి గుర్తింపు తీసుకురావాలన్నారు. బ్రాండ్ ఇండియాకు యువ ఆవిష్కర్తలే బ్రాండ్ అంబాసిడర్లని ప్రశంసించారు. సీవీ రామన్ జయంతి సందర్భంగా ఆయనకు నివాళి అర్పిస్తున్నట్లు చెప్పారు. రామన్ సాధించి విజయాలు అందరికీ ప్రేరణ ఇస్తాయన్నారు. ముఖ్యంగా యువ శాస్త్రవేత్తలకు ఆయన ఎంతో చేశారన్నారు. ప్రస్తుతం కోవిడ్ మహమ్మారి వేళ.. టెక్నాలజీ కీలక పాత్ర పోషించిందని, వర్చువల్ రియాల్టీ ఇప్పుడు వర్కింగ్ రియాల్టీగా మారిందని ప్రధాని అన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను యువతకు అందించేందుకు దేశం కట్టుబడి ఉందని, యువత తమ ఆవిష్కరణల ద్వారా కోట్లాది మంది జీవితాల్లో మార్పును తీసుకురాగలరన్నారు. కోవిడ్ మహమ్మారి ఎంతో నేర్పిందని, గ్లోబలైజేషన్ చాలా కీలకమైందని, అలాగే స్వయం సమృద్ధి కూడా చాలా ముఖ్యమైందన్నారు. యువత తమ ఆవిష్కరణలను ప్రదర్శించేందుకు ఆత్మనిర్భర్ భారత్ ఓ వేదికగా నిలుస్తుందన్నారు

అధ్యక్ష ఎన్నికల్లో అంతిమ విజయం మాదే

ఫలితాలు వెలువడే వరకు సంయమనం పాటించాలి
కరోనా కట్టడిపైనే తమ తొలి ప్రాధాన్యం
-మీడియాతో మాట్లాడిన జో బైడెన్

విల్మింగ్టన్,నవంబర్7(ఆర్ఎన్ఎ): అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్‌పై 40 లక్షల ఓట్లతో గెలుపు సాధిస్తామని డెమోక్రటిక్ అభ్యర్థి బిడెన్ ధీమా వ్యక్తం చేశారు. అయితే కౌంటింగ్ ఇంకా కొనసాగుతోందని, ప్రజలు సంయమనం పాటించాలని మీడియాతో అన్నారు. ఎన్నికల ఫలితాలపై శుక్రవారం ఆయన జాతినుద్దేశించి మాట్లాడారు.

అధ్యక్ష ఎన్నికల్లో తమ పార్టీ గెలిచినట్లు ఇప్పుడే ప్రకటించడం లేదని, అయితే ఈ ఎన్నికల్లో స్పష్టమైన మెజారిటీతో గెలవబోతున్నామని ఇప్పటివరకు వెలువడిన ఫలితాలను బట్టి స్పష్టమైందని అన్నారు. 24 గంటల క్రితం జార్జియాలో వెనుకంజలో ఉన్న తాము ప్రస్తుతం ఆధిక్యంలో కొనసాగుతున్నామని, పెన్సిల్వేనియాలో కూడా ముందంజలో ఉన్నామని అన్నారు. 24 ఏళ్ల అనంతరం అరిజోనాలో, జార్జియాలో గెలుపొందుతున్న డెమోక్రాట్స్ తామేనంటూ హర్షం వ్యక్తం చేశారు. ఈ ఎన్నికల్లో 7.4 కోట్ల ఓట్లతో విజయం సాధించబోతున్నామని, ట్రంప్‌పై 40 లక్షల ఓట్ల తేడాతో గెలుస్తామని చెప్పారు. 300కి పైగా ఎలక్టోరల్ ఓట్లు సాధించబోతున్నామని బిడెన్ అన్నారు.స

కరోనా వైరస్, ఆర్థిక వ్యవస్థ, పర్యావరణ మార్పు, జాతి విద్వేషం వంటి అంశాల్లో డెమోక్రాట్లు ప్రకటించిన ప్రణాళికలకు ప్రజలిస్తున్న తీర్పు ఇదని అన్నారు. శుక్రవారం తాజాగా 1,27 వేల కరోనా కేసులు నమోదయ్యాయి.

దీంతో తాము అధికారం చేపట్టిన తక్షణమే కరోనా నివారణ కోసం రూపొందించిన ప్రత్యేక ప్రణాళికను అమలు చేస్తామని బిడెన్ చెప్పారు. ఇకపై ప్రజలెవరూ కరోనాతో ప్రాణాలు పోగొట్టుకోవడం జరగదని అన్నారు. రోవైపు ట్రంప్ మద్దతుదారులు అనేక నగరాల్లోని ఎన్నికల కార్యాలయాల వెలువల ఆగ్రహం వ్యక్తంచేశారు. చాలా వరకు నిరసనలు ప్రశాంతంగా జరుగుతున్నాయని అధికారులు తెలిపారు.ఫిలడెల్ఫియాలో ఓట్ల కౌంటింగ్ జరుగుతున్న ప్రాంతానికి ఇద్దరువ్యక్తులు ఆయుధాలతో వచ్చారని అధికారులు తెలిపారు. ప్లోరిడాలోని పోర్ట్ లౌడెర్‌డేల్ ప్రాంతంలో జరిగిన ర్యాలీలో ఒక దుండగుడు కాల్పులు జరిపాడు. ఈ ఘటనలో ఇద్దరు మహిళలకు గాయాలయ్యాయి. ర్యాలీ లక్ష్యంగానే దుండగుడు కాల్పులు జరిపినట్లు పోలీసులు పేర్కొన్నారు. నిందితుడి కోసం గాలింపు కొనసాగుతోంది.

నేటినిజం
ఆదివారం 8-11-2020

దీపావళికి బాణాసంచా కాల్చకపోవడమే మంచిది !

కరోనా ఇంకా మనలను వీడలేదు. మననీడలా వెన్నాడుతూనే ఉంది. దీంతో పండగల్లో మజా లేకుండా పోయింది. పండగలపై కరోనా పడగనీడ కారణంగా ఏ పండగను ప్రజలు ఆస్వాదించలేక పోయారు. ఉగాది మొదలు మొన్నటి దసరా వరకు ఏ పండగా సక్రమంగా జరగలేదు. ప్రజలు జరుపుకోలేదు. తాజాగా ఇప్పుడు దీపావళి కూడా వస్తోంది. ఈ నేపథ్యంలో ప్రజల్లో మళ్లీ పండగపై ఆశలు ఉండడం సహజమే. బాణాసంచా కాల్చాలని పిల్లలు ఉబలాటపడుతుంటారు. అయితే కరోనా నేపథ్యంలో ఈ పండగకూడా మనం ఇంటికే పరిమితం కావాల్సి ఉంది. బయట కరోనా వేవ్ కొనసాగుతోంది. చలికాలం కావడంతో అతి జాగ్రత్తలు తీసుకోవాల్సిన సమయమిది. దీనికితోడు కాలుష్యానికి దూరంగా ఉండాల్సిందే. ఇంకా మనలను కరోనా పీడ వీడనందున దీపావళి బాణాసంచాకు కూడా దూరంగా ఉండాల్సిందే. ఊపిరితిత్తులకు హాని కలిగించే కాలుష్యకారక బాణాసంచాకు పూర్తిగా దూరంగా ఉంటామని, కాల్చబోమని ప్రజలు ప్రతిజ్ఞ తీసుకోవాలి. ఇది మనకే కాకుండా మన చుట్టుపక్కల వారికి కూడా అవసరమే. మనం కాల్చే బాణాసంచా ఇతరులకు హాని కలిగించే ప్రమాదం ఉంది. గతంలో బాణాసంచా కాల్చడం వేరు.. ఇప్పుడు కాల్చకుండా ఉండడం వేరు అన్నది గుర్తుంచుకుని దీపావళిని కేవలం దీపాలకే పరిమితం చేయడం మంచిది. ఈ క్రమంలో ఇప్పటికే అనేక రాష్ట్రాలు బాణాసంచాపై నిషేధం విధించాయి. ప్రభుత్వాలు నిషేధించిన క్రమంలో ప్రజలే దానిని నిషేధించుకుని దీపావళిని సంప్రదాయబద్ధంగా పూజలతో ఇంటికే పరిమితం కావడంపై దృష్టి సారించాలి. దీపావళి పండుగ సమీపిస్తున్న నేపథ్యంలో పలు రాష్ట్రాలు బాణసంచా కాల్చడాన్ని నిషేధిస్తున్నాయి. కొన్ని రాష్ట్రాలు పూర్తి స్థాయిలో నిషేధం విధిస్తే ,మరికొన్ని రాష్ట్రాలు ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకున్న కాలుష్య కారక టపాసులు కాల్చడంపై నిషేధం విధించాయి. కరోనా వైరస్ విజృంభణ, కాలుష్యం పెరిగిపోతూ ఉండడం వల్ల ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు ఈ నిర్ణయం తీసుకున్నాయి. ఒక్కో రాష్ట్రం బాణసంచా కాల్చడంలో నిషేధం విధించడంతో తమిళనాడు ప్రభుత్వం తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తోంది. దేశంలో బాణసంచాలో 90 శాతం తమిళనాడులోని శివకాశి ఇతర ప్రాంతాల్లో ఉత్పత్తి అవుతూ ఉండడంతో చాలా మంది ఉపాధి కోల్పోతారని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి పళనిస్వామి ఆందోళన వ్యక్తం చేశారు. అయితే వారికి ప్రత్యామ్నాయ ఉపాధి చూపడం ద్వారా వారిని కూడా ప్రమాదా లకు దూరంగా పెట్టాలి. కరోనాతో అనేక రంగాల్లో ఉపాధి కోల్పోయారు. ఇప్పుడు బాణాసంచాపై ఆధార పడి వేలాదిమంది పని చేస్తున్న దరిమిలా వారికి ఉపాధి ఇవ్వడం లేదా, భృతి ఇవ్వడమన్నది తమిళనాడు ప్రభుత్వంపై ఉంది. ఇకమరోవైపు ఢిల్లీని కాలుష్యం వేధిస్తోంది. ఢిల్లీలో రోజురోజుకి కాలుష్యం పెరిగిపోతూ ఉండడంతో దానిని అరికట్టాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వం తీసుకోవాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. దీపావళి పండుగ నేపథ్యంలో రాజధానిలో కాలుష్యం పెరిగిపోతోందంటూ దాఖలైన పిటిషన్లను విచారించిన బెంచ్ వీలైనంత త్వరగా కాలుష్య నివారణకు ఏర్పాట్లు చెయ్యాలని ఆదేశించింది. టపాసులపై నిషేధం విధించిన రాష్ట్రాల్లో ఢిల్లీ, మహారాష్ట్ర, పశ్చిమబెంగాల్, ఒడిశా, రాజస్తాన్, సిక్కిం, కర్ణాటక,హర్యానా ఉన్నాయి. తెలుగు రాష్ట్రాలు దీనిపై ఇంకా నిర్ణయం తీసుకోలేదు. బాణసంచా కాల్చడంతో వాయు కాలుష్యం పెరిగి ఆరోగ్యంపై ప్రభావం చూపిస్తుందని, కోవిడ్ విజృంభిస్తున్న వేళ టపాసులు కాల్చడం ప్రమాదకరమని ఆరోగ్య నిపుణులు తేల్చి చెప్పారు. దీంతో పలు రాష్ట్రాలు బాణసంచాపై నిషేధం విధించాయి. ఢిల్లీలో నవంబర్ 30 వరకు బాణసంచా కాల్చడంపై నిషేధం విధిస్తున్నట్టుగా ముఖ్యమంత్రి అరవింద్ కేజీవ్రాల్ ప్రకటించారు. దీపావళి పండుగ వేళ దేశంలో పటాకుల విక్రయాలు, వినియోగంపై

నిషేధం విధించే రాష్ట్రాల జాబితాలో హర్యానా కూడా తాజాగా చేరింది. కరోనా మహమ్మారి, శీతాకాలం నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించింది. బాణాసంచ పేల్చడం వల్ల వాయు కాలుష్యం పెరుగుతుందని, దీంతో కరోనా మహమ్మారి మరింత వ్యాప్తి చెందకుండా ఉండేందుకు విక్రయాలను బ్యాన్ చేస్తూ నిర్ణయం తీసుకున్నట్లు సీఎం మనోహర్‌లాల్ కట్టర్ పేర్కొన్నారు. ఢిల్లీల్లో ఈ నెల 7 నుంచి 30వ తేదీ వరకు నిషేధం కొనసాగుతుందని ఢిల్లీ సీఎం కేజీవ్రాల్ ప్రకటించారు. కాగా దేశ రాజధాని ఢిల్లీలో కరోనా మహమ్మారి మూడోసారి విజృంభిస్తున్నది. గత కొన్ని రోజులుగా ప్రతి రోజు సుమారు ఏడు వేల వరకు వైరస్ కేసులు నమోదవుతున్నాయి. అయితే వరుస పండుగలు, గాలి కాలుష్యం కరోనా వ్యాప్తికి కారణమని ఢిల్లీ సీఎం అరవింద్ కేజీవ్రాల్ తెలిపారు. కరోనా వ్యాప్తి నియంత్రణకు అన్ని చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా పర్యావరణ హిత పటాకులపైనా నిషేధం విధిస్తున్నట్లు తెలిపారు. పటాకులపై నిషేధం విధించిన ఢిల్లీ ప్రభుత్వం తాజాగా జరిమానాల గురించి కూడా వెల్లడించింది. దీపావళి పండుగ నేపథ్యంలో పటాకులు అమ్మినా లేక కాల్చినా రూ.లక్ష వరకు జరిమానా చెల్లించాల్సి ఉంటుందని హెచ్చరించింది. ఢిల్లీ పర్యావరణ శాఖ మంత్రి గోపాల్ రాయ్ శుక్రవారం ఈ విషయం తెలిపారు. పటాకులు అమ్ముతున్న లేదా కాల్చినట్టుగా కనిపించిన వ్యక్తులపై గాలి కేసులు నమోదు చేస్తామని ఆయన చెప్పారు. ఈ చట్టం కింద గరిష్ఠంగా రూ.లక్ష వరకు జరిమానా విధించవచ్చని మంత్రి గోపాల్ రాయ్ వెల్లడించారు. పటాకుల నిషేధంపై కార్యాచరణ సిద్ధం చేసేందుకు ఢిల్లీ కాలుష్య నియంత్రణ సంస్థ, పర్యావరణ శాఖ, ఢిల్లీ పోలీసులతో కలిసి సమావేశం నిర్వహిస్తామని ఆయన చెప్పారు. చలికాలం, కరోనా వైరస్ గాలి నాణ్యతపై ఆందోళన వ్యక్తం చేస్తూ ఒడిశా, రాజస్థాన్ రాష్ట్రాలు నిషేధం విధించాయి. మహారాష్ట్ర సర్కారు సైతం టపాసులకు దూరంగా ఉండాలని ప్రజలకు సూచించింది. అయితే అమ్మకాలు, వినియోగంపై మాత్రం నిషేధం విధించలేదు. పశ్చిమ బెంగాల్‌లో కాళీపూజ సందర్భంగా ఆ రాష్ట్ర టపాసులపై హైకోర్టు బ్యాన్ విధించింది. మరో వైపు బాణాసంచ కాల్చడంపై విధించిన నిషేధాన్ని ఎత్తివేయాలని తమిళనాడు సీఎం పళనిస్వామి రాజస్థాన్, ఒడిశా సీఎంలకు లేఖ రాశారు. తమిళనాడులో బాణాసంచ ఉత్పత్తి ద్వారా ప్రత్యక్షంగా నాలుగు లక్షల మంది, పరోక్షంగా మరో నాలుగు లక్షల మంది ఉపాధి పొందుతున్నారని పేర్కొన్నారు. నిబంధనల ప్రకారమే బాణాసంచ ఉత్పత్తి చేస్తున్నారని, దీంతో కాలుష్య సమస్య ఏర్పడ దన్నారు. ఈ మేరకు టపాసుల విక్రయాలు, వినియోగంపై విధించిన నిషేధాన్ని ఎత్తివేయాలని కోరారు.

దేశంలో కరోనా సెకండ్ వేవ్

ప్రమాదకరంగా మారే అవకాశం
ఆందోళన వ్యక్తం చేస్తున్న సీసీఎంబీ

న్యూఢిల్లీ,నవంబర్7(ఆర్ఎన్ఎ): ప్రపంచంలోని పలు దేశాల్లో సెకండ్ వేవ్ విరుచుకుపడుతూ.. పెద్ద ఎత్తున కేసులు నమోదవుతున్న పరిస్థితి. ఇలాంటివేళ.. మన దేశంలో సెకండ్ వేవ్ త్వరలో రానుందన్న అంచనాలు వ్యక్తమవుతున్నాయి. సెకండ్ వేవ్ ధాటికి ఇప్పటికే పలు దేశాల్లో లాక్ డౌన్ విధిస్తున్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో మన దగ్గర సెకండ్ వేవ్ షురూ అయితే పరిస్థితి ఏమిటి? అన్నది ఆందోళనగా మారింది. ఇదే అంశంపై సీసీఎంబీ డైరెక్టర్ రాకేశ్ మిశ్రా కీలక వ్యాఖ్యలు చేశారు. ఏ మాత్రం నిర్లక్ష్యంగా ఉన్నా.. ప్రాణాలకు ప్రమాదమని తేల్చారు. నిర్లక్ష్యం అసలే వద్దని.. ఏ మాత్రం ఉన్నా తెలంగాణ వ్యాప్తంగా పెద్ద ఎత్తున కేసులు నమోదు కావటానికి అవకాశం ఉందంటున్నారు. లాక్ డౌన్ నిబంధనల సడలింపుతో సాధారణ పరిస్థితులు నెలకొంటున్నాయని.. వైరస్ బలహీనం కావటంతో కేసులు తగ్గుతున్నాయన్న అపోహాతో జనం జాగ్రత్తల్ని పట్టించుకోవటం లేదన్నారు. మానవ తప్పిదంతోనే దేశంలో రెరడో దశ కరోనా ప్రమాదకరంగా మారే అవకాశం ఉందన్న ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఒకవేళ రెరడో దశ మొదలైతే.. కట్టడి కష్టమేనని.. ఇలాంటి పరిస్థితుల్లో మళ్లీ లాక్ డౌన్ విధించాల్సిన అవసరం రావొచ్చన్నారు. జనం ఎంత జాగ్రత్తగా ఉంటే అంత మంచిదన్న ఆయన.. టీకా రావటానికి మరింత సమయం పట్టే అవకాశం ఉందన్నారు.

దేశ వ్యాప్తంగా ఉన్న జనాభాకు టీకా అందాలంటే కనీసం ఏడాది నుంచి రెరడేళ్ల వరకు పడుతుందన్న ఆయన.. ఈ లోపు చాలానే వేవ్స్ వస్తూ ఉంటాయన్నారు. తెలంగాణలో కొద్ది రోజులుగా కేసుల నమోదులో హెచ్చుతగ్గులు నమోదవుతున్నాయని.. ఈ కారణంగా ఒక రోజు ఎక్కువగా.. ఒక రోజు తక్కువగా కేసులు నమోదవుతున్నాయని.. జాగ్రత్తగా ఉండకుంటే మూల్యం చెల్లించాల్సి ఉంటుందన్నారు.

సిద్దిపేట జిల్లాలో దారుణం
ఇద్దరు ఆడపిల్లల గొంతుకోసిన కిరాతక తండ్రి

సిద్దిపేట,నవంబర్7(ఆర్ఎన్ఎ): దుబ్బాక మండలం చిట్టాపూర్ గ్రామంలో దారుణం జరిగింది. ఓ తండ్రి తన కుమార్తెల పట్ల ఘోరంగా ప్రవర్తించాడు. ఇద్దరు కుమార్తెల గొంతు కోశాడు. దీన్ని గమనించిన స్థానికులు.. ఆ ఇద్దరమ్మాయిలను హుటాహటిన సిద్దిపేట ఏరియా ఆస్పత్రికి తరలించారు. అమ్మాయిలిద్దరి పరిస్థితి విషమంగా ఉంది. ఈ అఘాయిత్యానికి పాల్పడిన నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. ఆడపిల్లలు అనే అక్కసుతోనే ఈ దారుణానికి పాల్పడినట్లు తెలుస్తోంది. నిందితుడిని మహ్మద్‌గా పోలీసులు గుర్తించారు. 15 రోజుల క్రితం మహ్మద్ తన కుటుంబంతో జీవనోపాధి కోసం నాందేడ్ నుంచి మిరుదొడ్డిలోని మోతెకు వలస వచ్చాడు. పిల్లల ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉండటంతో.. కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఇద్దరు కూతుళ్లతో ఉంటున్న అతను కొంత కాలంగా సైకోలా ప్రవర్తిస్తున్నాడు. దీంతో గ్రామస్తులు వారి కుటుంబాన్ని మోతె నుంచి వెల్లగొట్టడంతో చిట్టాపూర్లో ఉంటున్నారు. ఈ క్రమంలోనే శనివారం ఉదయం ఇంట్లో గొడవ జరిగింది. దీంతో తలుపులు మూసి కూతుళ్ళ గొంతు కొస్తానని బెదిరింపులకు దిగాడు. వెంటనే అప్రమత్తమైన స్థానికులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. స్పందించిన పోలీసులు.. తలుపులు బద్దలు కొట్టి ఇంట్లోకి వెళ్లారు. అప్పటికే ఇద్దరు కూతుళ్ళ గొంత కోయడానికి సిద్ధమైయ్యాడు. సమయానికి పోలీసులు రావడంతో ఇద్దరి పిల్లలకు ప్రాణప్రాయం తప్పింది. ఈ క్రమంలో పోలీసులపైకి సైతం మహమ్మద్ దాడికి ప్రయత్నించాడు. అయినప్పటికీ ప్రాణాలకు తెగించి చిన్నారులను కాపాడారు.

గౌరవం, ప్రతిష్ఠ కోసమే అగ్రి చట్టాలపై పోరాటం
కాంగ్రెస్ నేత నవజోత్ సింగ్ సిద్ధు

చండీగఢ్,నవంబర్7(ఆర్ఎన్ఎ): పంజాబ్ రాష్ట్ర గౌరవం, ప్రతిష్ఠ కోసమే వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకగా రాష్ట్ర రైతులు ఐక్యంగా పోరాడుతున్నారని కాంగ్రెస్ నేత నవజోత్ సింగ్ సిద్ధు తెలిపారు. అమత్‌సర్‌లోని వల్లా సబ్జీ మండి వద్ద గురువారం జరిగిన కార్యక్రమంలో రైతులను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. కేంద్రం ప్రభుత్వం తెచ్చిన నల్ల చట్టాలపై పోరాటంలో యావత్ పంజాబ్ ఐక్యంగా ఉన్నదని సిద్ధు అన్నారు. గౌరవం, మర్యాద, ప్రతిష్ఠ కోసమే వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా రైతులు పోరాడుతున్నారని ఆయన చెప్పారు. పంజాబ్ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం వేల కోట్ల రుపాయలు రుణపడి ఉన్నదని తెలిపారు.

మరోవైపు వాస్తవ సమస్యల నుంచి దష్టి మళ్లించేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని సిద్ధు విమర్శించారు. ఈ నల్ల చట్టాల వల్ల కేంద్ర ప్రభుత్వం వైఖరి ఏమిటో స్పష్టమవుతున్నదని చెప్పారు. పంట వ్యర్థాలను తగులబెట్టే రైతులను శిక్షించడం, విద్యుత్ సవరణ బిల్లును అమలు చేయడం, వ్యవసాయ రాయితీలు ఎత్తివేయడం వంటి తదుపరి అజెండాను పూర్తిచేసే పనిలో కేంద్ర ప్రభుత్వం ఉన్నదని సిద్ధు ఆరోపించారు.

దీపావళి పటాకులు పేల్చడాన్ని నిషేధించిన కర్ణాటక

బెంగళూరు,నవంబర్7(ఆర్ఎన్ఎ): కరోనా వైరస్ వ్యాప్తి చెందకుండా కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటోంది. అయినప్పటికీ రోజురోజూకు రాష్ట్రంలో కరోనా వైరస్ పాజిటివ్ కేసులు

పెరిగిపోతున్నాయి. ఈ నేపథ్యంలో కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది.

ఈ ఏడాది దీపావళి సందర్భంగా పటాకులు పేల్చడాన్ని నిషేధించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు కర్ణాటక ముఖ్యమంత్రి బిఎస్ యడ్యూరప్ప శుక్రవారం తెలిపారు. కోవిడ్ 1÷-ఖ9 మరియు ఇతర కారణాల వల్ల ఈ సంవత్సరం దీపావళి సందర్భంగా పటాకులు పేల్చడాన్ని నిషేధించాలని మేము నిర్ణయించామని సీఎం చెప్పారు. ఈ నిర్ణయం తీసుకునే ముందు మేము చర్చలు జరిపామని సీఎం పేర్కొన్నారు.

ట్రంప్ తీరుపై అమెరికన్లలో అగ్రహం

ఓటమి అంచున ఉన్నా ఇంకా బేరాలు
ట్రంప్‌లో పెరుగుతున్న అసహనం
జో బైడన్‌కు ఉన్న హూందా కూడా లేదు

వాషింగ్టన్,నవంబర్7(ఆర్ఎన్ఎ): అమెరికా అధ్యక్ష ఎన్నికల ఫలితాలు పూర్తిగా వెలువడనప్పటికీ ట్రంప్ ఓటమి అంచున ఉండగా, జో బైడెన్ గెలుపునకు చేరువయ్యారు. ఈ దశలో బైడెన్ హుందాగా మాట్లాడు తుంటే ట్రంప్ మాత్రం అసమనంతో ఉన్నారు. శ్వేత సౌధం వీడాల్సి వస్తుందన్న బాధలో ఆయన ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడుతున్నారు. అయితే ట్రంప్ అధ్యక్ష పదవి చేపట్టిన నాటినుంచి కూడా వివాదా స్పదంగానే ఉన్నారు. పెద్దన్న హోదాలో హుందాగా వ్యవహరించిన దాఖలాలు అరుదు. అందుకే ఓటమి పొందుతున్నా ఇంకా అహం వీడడం లేదు. గెలుపు తనదేనని బింకాలకు పోతున్నారు. దీంతో తోలి వారికి,పార్టీ వారికి కూడా ట్రంప్ వ్యవహార శైలిపై అసహనం వ్యక్తం అవుతోంది. అధికారం చేపట్టినప్పటి నుంచి తరచూ వివాదాల్లో చిక్కుకుపోయిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా తన సొంత పార్టీ నేతల నుంచే విమర్శలు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఎన్నికల పక్రియపై విచ్చలవిడి విమర్శలకు దిగడం, కౌంటింగ్ పక్రియ నిలిపివేతకు న్యాయస్థానాల్లో కేసులు, కౌంటింగ్ సాగుతూండగానే తాను గెలిచినట్లుగా ప్రకటించుకోవడం వంటి వాటిపై రిపబ్లికన్ పార్టీ నేతలు పలువురు గుర్రుగా ఉన్నారు. దీంతో ట్రంప్ చర్యలకు పార్టీ తరఫు నుంచి తగిన మద్దతు లేదు సరికదా.. రిపబ్లికన్ల నేతగా మరోసారి ఎన్నుకునే అవకాశాలూ మృగ్యమవుతున్నాయి. సెనేట్‌లో ట్రంప్ మద్దతుదారుగా ఇప్పటివరకూ వ్యవహరించిన మిచ్ మెక్‌కానెల్ ఇప్పటికే ఓట్ల లెక్కింపు జరుగుతూండగానే గెలిచినట్లు ట్రంప్ ప్రకటించడాన్ని పరోక్షంగా ఆక్షేపించారు. గెలిచానని చెప్పుకోవడం వేరు. ఓట్ల లెక్కింపు పూర్తి కావడం వేరుఅని కెంటకీ నుంచి గెలుపొందిన మిచ్ స్పష్టం చేశారు. ట్రంప్‌పై తమ వ్యతిరేకతను స్పష్టం చేసిన వారిలో మిచ్ ఒక్కరే లేరు. ఫ్లారిడా సెనేటర్, ఇటీవలే ట్రంప్ ర్యాలీలో ప్రసంగాలు చేసిన మార్కో రూబియో ట్విట్టర్ వేదికగా ట్రంప్ నిర్ణయాలకు వ్యతిరేకంగా వ్యాఖ్యానించడం చెప్పుకోవాల్సిన అంశం. చట్టబద్ధంగా పోలైన ఓట్ల లెక్కింపులో జాప్యం జరగడం మోసం కాదని ట్వీట్ చేశారు. ఎన్నికల్లో అక్రమాలు జరిగాయంటూ ట్రంప్ ఆరోపణలు చేయడంపై అమెరికా ప్రజలు కూడా ఆగ్రహంగా ఉన్నారు. చట్టబద్ధమైన ఓట్లనే లెక్కిస్తే తనదే గెలుపని అనడంపై మండిపడుతున్నారు. వైట్‌హౌస్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ ఎన్నికల్లో నిజాయతీగా గెలవలేరని డెమొక్రాట్లకు తెలుసు. అందుకే భారీగా అవకతవకలకు, అక్రమాలకు పాల్పడ్డారు. లక్షలాదిగా గుర్తు తెలియని మెయిల్ ఇన్ ఓట్లు వేయించారు. దీనికి సంబంధించి నా దగ్గర చాలా ఆధారాలున్నాయని ట్రంప్ అసహనం వ్యక్తం చేయడం చూస్తుంటే ఆయన తీరుకు అమెరికన్లు ఆగ్రహంగా ఉన్నారు. ఎన్నికల ఫలితాల విశ్లేషకులు, ప్రముఖ టెక్ సంస్థలు, మీడియా.. డెమొక్రాట్ల పక్షాన నిలబడి ఓటర్లను మభ్యపెట్టా యని ట్రంప్ ఆరోపణలు గుప్పించారు. శ్వేతసౌధంలో ట్రంప్ మీడియా సమావేశాన్ని ఏబీసీ, సీబీఎస్, ఎన్‌బీసీ వంటి వార్తా చానళ్లు పట్టించుకోలేదు. ట్రంప్ వ్యాఖ్యలపై సీఎన్ఎన్‌కు చెందిన ఆండర్సన్ కూపర్.. తన సమయం ముగిసిందని తెలిసి వెనక్కి తిరిగి వెళ్తున్న ఊబకాయం తాబేలు వంటి వాడంటూ ట్రంప్‌ను ద్దేశించి వ్యాఖ్యానించారు. అక్రమాలు జరగలేదని అందరూ భావిస్తుండగా ట్రంప్ ఆధారాలు లేకుండా ఆరోపణలు చేస్తుండటం వల్లే ఆ సమావేశాన్ని తాము ఆపేశామని ఎన్‌బీసీకి చెందిన లెస్టర్ హోల్ట్ చెప్పారు. భారీగా దొంగ ఓట్లు పడ్డాయనేందుకు ఎలాంటి సూచనలు కనిపించడం లేదని, ఇది ట్రంప్ చేస్తున్న ఆరోపణ అని సీబీఎస్ కరస్పాండెంట్ నాన్సీ చెప్పారు. అధ్యక్షుడు చేస్తున్న తప్పును సరి చేసేందుకే తాము ట్రంప్ కార్యక్రమాన్ని ప్రసారం చేయలేదని ఎంఎస్ఎన్‌బీసీ వ్యాఖ్యాత బ్రియాన్ విలియమ్స్ అన్నారు. 'మాకు తెలిసినంత వరకు చట్ట విరుద్ధమైన ఓట్లు ఏమీ లేవు. మాకు తెలిసిన ప్రకారం ట్రంప్‌కు గెలుపు కూడా లేదు అని పేర్కొన్నారు. ఓట్ల లెక్కింపు జాప్యం అవుతుండటంతో ట్రంప్ అసహనంతో ఉన్నట్లు కనిపిస్తోందన్నారు.

మూడేళ్లయినా మారని ఆర్థిక పరిస్థితులు

సామాన్యులకు మరిన్ని రద్దు కష్టాలు
ఖరీదుగా మారిన బ్యాంకింగ్ లావాదేవీలు

న్యూఢిల్లీ,నవంబర్7(ఆర్ఎన్ఎ): నగదు చెలామణి బాగా ఎక్కువగా ఉన్న భారతదేశంలో పెద్దనోట్ల రద్దు వల్ల ఏర్పడిన సంక్షోభం ఇంకా కొనసాగుతూనే ఉంది. దాదాపు మూడేళ్లయినా దాని ప్రభావంనుంచి ఆర్థిక వ్యవస్థ కోలుకోక పోగా, దాని ప్రభావం ఇంకా వీడం లేదు. ఆన్‌లైన్ సేవలతో ఇప్పుడు అనేక సంస్థలు లాభాలు ఆర్జిస్తున్నాయి. పేటిఎం, గూగుల్ పే వంటి సంస్థలకు అప్పనంగా ఆదాయాన్ని కట్టబెట్టినట్లు అయ్యింది. ఇకపోతే లావాదేవీలన్నీ బ్యాంకింగ్ ద్వారా ఎక్కువగా జరిగేందుకు అవకాశాలు ఏర్పడ్డాయి. దీంతో వారు మన లావాదేవీలపై ఆంక్షలు పెటట్ఇ, వాటిని అధిగమించిన సందర్భాల్లో సర్‌ఛార్జీలు వేస్తున్నారు. కరోనాతో ప్రజలు తీవ్రంగా నష్టపోయినా బ్యాంక్‌ల తీరులో మార్పు రావడం లేదు. బ్యాంకింగ్ నిపుణులు చెప్పిన మాటలు మూడేళ్లగా చూస్తుంటే బూటకమని తేలింది. సామాన్యులు బ్యాంకుల వైపు వెళితే వాతలు తప్ప మరోటి కనపించడం లేదు. గతంతో పోలిస్తే ఇప్పుడు బ్యాంక్ సేవలు ఖరీదైనవిగా మారాయి. ప్రతి పనికి సర్వీస్ టాక్స్ పేరుతో చేస్తున్న వసూళ్ల కారణంగా సామాన్యులు బ్యాంకుల జోలికి వెళ్లని దుస్థితి కల్పించారు. ఎటిఎంలను దిష్టిబొమ్మలుగా మార్చారు. నగదు దక్కకుండా చేయడంతో పాటు, నగదు కోసం కళ్లరిగేలా తిరిగితే తప్ప దక్కని దుస్తితి తీసుకుని వచ్చారు. బ్యాంకుల లావేదేవీలు పెంచేందుకు నోట్ల రద్దు తోడ్పడుతుందని, పారదర్శకత పెరగుతుందని అన్న మాటల్లో అర్థం లేదని మూడేళ్ల పరిణామాలను పరిశీలించిన వారికి తెలుస్తుంది. లావాదేవీలు పెరిగి బ్యాంకులపైనా పనిభారం పెరిగి ఉద్యోగ నియామకాలకు కూడా అవకాశాలు వస్తాయని భావించారు. కానీ లావాదేవీలు తగ్గాయని తెలుసుకుంటే మంచిది. నగదు లావాదేవీలను తగ్గించేందుకు గట్టి చర్యలు అవసరమని ఎంతో కాలంగా ప్రభుత్వ వర్గాలు భావిస్తున్నాయి. బ్యాంకులు కూడా దీనినే ప్రోత్సహిస్తున్నాయని పేర్కొన్నారు. అధిక విలువ కల నోట్లు రద్దు చేయటంతో నగదు చలామణి తగ్గిపోనుందన్నారు. ఈ రెండూ జరిగినా సేవల విషయంలో బ్యాంకులు వ్యాపార ధోరణి అవలంబించడం వల్ల సామాన్యకలు ఒరిగిందేమీ లేదు. దీనికి తోడు ఎలక్ట్రానిక్ చెల్లింపుల విధానం ఇటీవలకాలంలో బాగా వాడుకలోకి వచ్చింది. దీంతో ఇప్పటికే మనదేశం పూర్తి నగదు రహితం కాకపోయినా, తక్కువ నగదు చలామణి దిశగా ముందుకు సాగుతోంది. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నోట్ల రద్దు నిర్ణయం నగదు రహిత ఆర్థిక వ్యవస్థగా మారేందుకు కొంత వీలుకల్పించినా అది కూడా పెటిఎం, వీసాలాంటి సంస్థలకు మేలుచేసేదిగా మారిందే తప్ప మరోటి కాదు. నల్లధనం సమస్య తగ్గి, అధికారిక లావాదేవీలు పెరిగిన పక్షంలో అది ఆర్థికాభివృద్ధిపై సానుకూలమైన ప్రభావం చూపుతుంది. ప్రభుత్వ ఆదాయాలు పెరిగి, లోటుభారం తగ్గుతుంది. నల్లధనం కట్టడికి, ఇతరత్రా ప్రభుత్వ తీసుకునే నిర్ణయాలతో ఆర్థికాభివృద్ధి ఇంకా అధికం అవుతుంది. కేంద్ర ప్రభుత్వం జీఎస్‌టీ విధానాన్ని అమల్లోకి తీసుకుని రావడంతో వ్యాపారాలు చిన్నబోయాయి. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సానుకూలమైనదని అందరూ అంచనా వేసినా అది తప్పని తేలిపోయింది. రద్దు నిర్ణయంతో మనదేశంలో రూ. 30 లక్షల కోట్లకు పైగా నల్లధనం కుప్పకూలుతుందని ఆర్థిక నిపులు వేసిన అంచనాలు తలకిందుల య్యాయి. అధిక విలువ కల నోట్లు చెలామణిలో ఉండటం, ఇతరత్రా సవాళ్ల వల్ల నల్లధనాన్ని పూర్తిగా అదుపు చేయలేని పరిస్థితి ఇప్పటి వరకూ ఉందని ప్రచారం చేస్తూ వచ్చారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం విప్లవాత్మకమైనది మాత్రమే కాకుండా నల్లధనాన్ని గణనీయంగా తగ్గించివేస్తుందని అన్నారు. రూ.500, రూ.1000 నోట్ల రద్దుతో ప్రస్తుతం అనధికారికంగా ప్రభుత్వ లెక్కల్లోకి రాకుండా ఉన్న సొమ్మంతా బ్యాంకు ఖాతాల్లో చేరగలదని బుకాయించారు. ఇకపోతే చిన్న మొత్తాల నుంచి భారీ చెల్లింపుల వరకూ అంతా నగదు ద్వారానే చేసే అవకాశం పెరుగుతందని అన్నారు. అయితే బ్యాంకులు, కార్డుల ద్వారా చెల్లింపులు పెరిగేందుకు అవకాశం మాత్రమే వచ్చిందిని స్పష్టమవుతోంది. మనదేశంలో దాదాపు 100 కోట్ల సేవింగ్స్ బ్యాంక్ ఖాతాలు ఉన్నాయి. డెబిట్ కార్డులు, క్రెడిట్ కార్డుల సంఖ్య ఇంతకంటే ఎక్కువగా ఉంటుంది. దీన్ని బట్టి బ్యాంకింగ్ లావాదేవీలు ఇకపై అధికం అవుతాయన్నారు. ఇప్పటికే ప్రభుత్వం 'జన్‌ధన్ యోజన' కింద సామాన్యులకు బ్యాంకు ఖాతాల నదుపాయం అందుబాటులోకి తీసుకువచ్చింది. దీనివలన బ్యాంకింగ్ కార్యకలాపాలు పెరగనున్నాయని అన్నారు. అలాగే అన్ని ఖాతాలకూ ఆధార్‌ను అనుసంధానం చేయడం, నగదు బదిలీ పథకం వంటి ప్రభుత్వ చర్యలు నగదు లావాదేవీలను తగ్గించే కార్యక్రమాల్లో భాగమే అన్నారు. మొత్తంగా బ్యాంకుల సేవలను చూస్తే సామాన్యులు అటువైపు వెళ్లకుండా చేశారు.

సన్నాలు వేయమని మొహం చాటేస్తే ఎలా

-సన్నవడ్లకు రూ.2500 ధర చెల్లించాల్సిందే: పొన్నం

కరీంనగర్,నవంబర్7(ఆర్ఎన్ఎ): రాష్ట్రంలో రైతులు సన్నవడ్లు వేయాలని చెప్పిన సీఎం కేసీఆర్ వాటి కొనుగోలు విషయంలో మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. ఆనాడు సన్నాలు వేయాలని చెప్పి ఇప్పుడు రైతులతో ఎందుకు దోబూచు లాడుతున్నారని ప్రశ్నించారు. ఇప్పుడు సన్నవడ్లకు మద్దతు ధర అడుగుతుంటే కేసీఆర్‌కు ఎందుకంత కోపం అని నిలదీశారు. బీజేపీ, టీఆర్ఎస్ ఇద్దరూ తోడు దొంగలే అని విమర్శించారు. సన్నవడ్లకు రూ.2500 ఇవ్వకపోతే పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని పొన్నం ప్రభాకర్ హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన మూడు వ్యవసాయ బిల్లులు రైతులకు ఉరితాడు వంటివని పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ ఇప్పటికే ప్రభుత్వ వ్యాపార సంస్థలను అంబానీ, ఆదానీలకు ఇచ్చినట్టుగా పంటలను వ్యాపార సంస్థలకు కట్టబెట్టేందుకు వ్యవసాయ చట్టాన్ని తీసుకువచ్చారని అన్నారు. ఈ బిల్లులను వ్యతిరేకిస్తున్నట్లు కేసీఆర్ నాటకాలు ఆడుతున్నాడని, రాజస్థాన్, పంజాబ్ రాష్ట్రాల్లో వ్యవసాయ చట్టాన

అమెరికా ఎన్నికల్లో మహిళల హవా

131 మంది కాంగ్రెస్‌కు ఎన్నిక

వాషింగ్టన్,నవంబర్7(ఆర్ఎన్ఎ): తాజాగా జరిగిన అమెరికా ఎన్నికల్లో ఎక్కువ మంది మహిళలు ఎన్నికయ్యారు. అమెరికా ఎన్నికల చరిత్రలో ఇదో రికార్డు. గతంలో ఎప్పుడూ ఇంత మహిళలు అమెరికన్ కాంగ్రెస్‌కు ఎన్నిక కాలేదు. ఎక్కువ మంది మహిళలు డెమొక్రాటిక్ పార్టీకి చెందిన వారే. ఇప్పటి వరకు పూర్‌ఖైన కౌంటింగ్ వివరాల ప్రకారం.. 117వ అమెరికన్ కాంగ్రెస్‌లో మొత్తంగా 131 మంది మహిళలు తమ సేవలను అందించనున్నారు. అయితే ఇందులో రిపబ్లికన్ పార్టీ చాలా వెనకబడి ఉంది. ఆ పార్టీ నుంచి కేవలం 31 మంది మహిళలు మాత్రమే ఉండగా, డెమొక్రాటిక్ పార్టీ నుంచి 100 మహిళా అభ్యర్థులు ఉన్నారు. కాగా, ఈ మొత్తం అభ్యర్థుల్లో 106 మంది తమ తమ స్థానాల నుంచి ఇప్పటికే విజయం సాధించారు. ఇందులో డెమొక్రాటిక్ పార్టీ నుంచి 83 మంది ఉండగా, రిపబ్లికన్ పార్టీకి చెందిన వారు కేవలం 23 మంది మాత్రమే. ఇక మరో 29 మంది తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. అయితే వీరు గెలిచే అవకాశాలు బలంగానే ఉన్నట్లు అమెరికా వర్గాలు తెలిపాయి.

అమెరికా ఎన్నికల్లో నెల్లూరు వాసి విజయం

-చలంచెర్ల ఏడుకొండలు సత్తా

వాషింగ్టన్,నవంబర్7(ఆర్ఎన్ఎ): అమెరికాలో జరిగిన ఎన్నికల్లో నెల్లూరు వాసి చలంచెర్ల ఏడుకొండలు సత్తా చాటారు. కాలిఫోర్నియా రాష్ట్రంలోని ఫోల్సమ్ ఎన్నికల్లో అత్యధిక ఓట్లతో కౌన్సిల్‌గా ఆయన ఎన్నిక అయ్యారు. సామాన్య గిరిజన కుటుంబంలో జన్మించిన ఆయన అంచెలంచెలుగా ఎదిగారు. నెల్లూరు జిల్లా విడవలూరులో సామాన్య గిరిజన కుటుంబంలో ఏడుకొండలు జన్మించారు. ఇంటర్ వరకు ఇదే గ్రామంలో చదువుకున్నారు. ఆ తర్వాత ఎస్వీ యూనివర్శిటీలో కంప్యూటర్ సైన్స్‌లో ఇంజనీరింగ్ చదివారు. అనంతరం యూనివర్శిటీలో కోఆ÷-ఖపరేటివ్ డైరెక్టర్‌గా పనిచేశారు. తర్వాత సివిల్స్ రాసి ఐఈఎస్ అధికారిగా ఎంపికయ్యారు. కొన్నాళ్లపాటు ఇండియాలోనే పనిచేశారు. ఐఏఎస్ అధికారి కుమార్తెను వివాహం చేసుకున్నారు. ఏడుకొండలు సింగపూర్‌లో కొన్నాళ్ల పాటు ఉన్నారు. ఆ తర్వాత అమెరికాలోని కాలిఫోర్నియా రాష్ట్రంలోని ఫోల్సమ్ సిటీలో ఉంటున్నారు. అవుతార్ ఐటీ సొల్యూషన్ స్థాపించి సీఈవోగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఆయన ఎక్కువగా సేవా కార్యక్రమాలు చేస్తుంటారు. తెలుగు రాష్ట్రాల్లో 2 వందల మంది గిరిజన విద్యార్థులను చదివిస్తున్నారు. సొంతూరు విడవలూరులోనూ స్కూల్ అభివృద్ధికి తన వంతు సహాయం అందించారు. అమెరికా ఎన్నికల్లో తమ ప్రాంత వాసి విజయం సాధించడంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

కరోనా నష్టాలపై నేడు సిఎం కెసిఆర్ సమీక్ష

యాదాద్రి ఆలయ పురోగతిపైనా చర్చ

హైదరాబాద్,నవంబర్7(ఆర్ఎన్ఎ): కరోనా మహమ్మారి కారణంగా తెలంగాణకు జరిగిన ఆర్థిక నష్టంపై ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు సమీక్ష నిర్వహించనున్నారు. ప్రగతి భవన్‌లో శనివారం మధ్యాహ్నం 2 గంటలకు సమీక్ష జరుగనుంది. 2020-2021 బ్జడెట్‌పై మధ్యంతర సమీక్ష జరుపనున్నారు. కరోనా

మహమ్మారి నేపథ్యంలో చేపట్టాల్సిన చర్యలు, సవరించాల్సిన అంశాలపై కూలంకషంగా చర్చించనున్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు, ఆర్థికశాఖ అధికారులు సమీక్షకు హాజరుకున్నారు. శనివారం సమీక్షలో వచ్చే అంచనాలపై ఆదివారం మంత్రులు, అన్నిశాఖల కార్యదర్శులతో సీఎం కేసీఆర్ సమావేమయ్యే అవకాశం ఉంది. అలాగే సాయంత్రం యాదాద్రి దేవాలయ నిర్మాణ పనుల్లో పురోగతిపై సైతం సీఎం కేసీఆర్ సమీక్ష నిర్వహించనున్నారు. సమావేశానికి వైటీడీఏ స్పెషల్ ఆఫీసర్, యాదాద్రి కలెక్టర్, రోడ్లు భవనాలశాఖ అధికారులు, ఆలయ ఈవో హాజరుకానున్నారు.

పుతిన్‌కు ఓ అరుదైన వ్యాధి

-రష్యా అధ్యక్ష పదవికి రాజీనామా యోచన?

మాస్కో,నవంబర్6(ఆర్ఎన్ఎ): రష్యా అధ్యక్షుడిగా.. ప్రధానిగా కొన్ని దశాబ్దాల పాటు తన బలాన్ని నిరూపించుకుంటూ ఎదిగిన వ్లాదిమర్ పుతిన్‌ను ఓ అరుదైన వ్యాధి అంటుకుంది. రష్యా అధ్యక్షుడిగా జీవితకాలం తనే ఉండేలా రాజ్యాంగ సవరణ చేసుకొని ప్రజల చేత రెఫరెండం చేయించుకొని మరీ కొనసాగుతున్న పుతిన్‌కు ఇప్పుడు ఓ భయంకర వ్యాధి ఆ పదవి నుంచి దిగిపోయేలా చేసిందని మీడియాలో వార్తలు వస్తున్నాయి. రష్యా అధ్యక్షుడు వ్లాదిమర్ పుతిన్ సంచలన నిర్ణయం తీసుకున్నట్టు తెలిసింది. వచ్చే ఏడాది జనవరిలో ఆయన అధ్యక్ష పదవి నుంచి తప్పుకుంటున్నట్లు తెలుస్తోంది.అరుదైన వ్యాధి కారణంగానే పుతిన్ ఈ అధ్యక్ష బాధ్యతల నుంచి తప్పుకునేలా కుటుంబ సభ్యులతో పాటు వైద్యులు సైతం ఒత్తిడి చేస్తున్నారని రష్యాలోని ఓ ప్రముఖ పత్రిక తన కథనంలో పేర్కొంది. 68 ఏళ్ల రష్యా అధ్యక్షుడు వ్లాదిమర్ పుతిన్ కు పార్కిన్సన్ వ్యాధి సోకింది.ఈ వ్యాధి వల్ల మెదడులోని నాడీ వ్యవస్థ దెబ్బతింటుంది. ఈ సమయంలో పదవీ బాధ్యతలను నిర్వర్తించడం అంత సరైరది కాదని వైద్యులు సూచించినట్లు తెలిసింది. బతికున్నంత కాలం అధ్యక్ష పదవిని చేసేలా రాజ్యాంగ సవరణ చేసిన పుతిన్‌ను ఇప్పుడున్న పరిస్థితుల్లో ఏ శక్తి వ్యక్తి కూడా రష్యా అధ్యక్షుడిగా దించలేడు.కానీ అనూహ్యంగా ఆయనను ఓ అరుదైన వ్యాధి గద్దెదించుతుండడం విశేషంగా మారిందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

ప్రస్తుతం పుతిన్ అనారోగ్యంతో తన విధులను ఇంటి నుంచే నిర్వర్తిస్తున్నారని.. భవిష్యత్ లో వ్యాధి మరింత ముదిరి ఇబ్బంది పెట్టే అవకాశం ఉన్నందున అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తారనే వార్తలు వినిపిస్తున్నాయి. గత 20 ఏళ్లుగా రష్యాను ఏకచ్ఛత్రాధిపత్యం కింద పుతిన్ పాలిస్తున్నారు. 1999 నుంచి 2024 వరకు ఆయనే పదవిలో ఉండనున్నారు.

కరోనా బాధితురాలికి వాచ్‌మెన్ వేధింపులు

-ఫిర్యాదుతో అదుపులోకి తీసుకున్న పోలీసులు

ముంబై,నవంబర్7(ఆర్ఎన్ఎ): ముంబైలో ఓ ఆస్పత్రి వాచ్‌మాన్ దారుణానికి ఒడిగట్టాడు. ఆ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కరోనా బాధితురాలిపై లైంగిక వేధింపులకు పాల్పడ్డాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. ముంబైలోని మలద్ ఏరియాలోగల ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో వాచ్‌మాన్ పనిచేస్తున్న వ్యక్తి ఆ ఆస్పత్రి కొవిడ్ వార్డులో చికిత్స పొందుతున్న బాధితురాలిని లైంగికంగా వేధించాడు. మహిళ తన గదిలో ఒంటరిగా ఉన్న సమయం చూసి అందులో చొరబడిన వాచ్‌మన్ ఆమెపట్ల అసభ్యకరంగా ప్రవర్తించాడు. దాంతో ఆమె పోలీసులకు ఫోన్‌చేసి జరిగిన విషయం చెప్పింది. వెంటనే ఆస్పత్రికి చేరుకున్న పోలీసులు మహిళ నుంచి వాంగ్మూలం నమోదు చేసుకున్నారు. అనంతరం నిందితుడిపై కేసు నమోదుచేసి అదుపులోకి తీసుకున్నారు.

ఆచార్య రంగాకు వెంకయ్య నివాళి

న్యూఢిల్లీ,నవంబర్7(ఆర్ఎన్ఎ): ప్రముఖ స్వాతంత్య్ర సమరయోధులు ఆచార్య ఎన్జీ రంగా జయంతి సందర్భంగా ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు నివాళులు అర్పించారు. తన నివాసంలో ఎన్జీ రంగా చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించారు. ట్విట్టర్ వేదికగా ఎన్జీ రంగా సేవలను గుర్తు చేసుకున్నారు. ప్రముఖ స్వాతంత్య్ర సమరయోధులు, మాజీ పార్లమెంటు సభ్యులు, రైతు నాయకులు ఆచార్య ఎన్.జి.రంగా గారి 120వ జయంతి సందర్భంగా వారి స్మృతికి నివాళులు అర్పిస్తున్నాను. రైతు సంక్షేమం దిశగా వారి కృషి మరువలేనిది. అందరికీ ఆహారం అందించేందుకు ఆరుగాలం శ్రమించే అన్నదాతల సంక్షేమం, రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయడం లాంటివి శ్రీ రంగా గారికి ఇచ్చే నిజమైన నివాళులని ట్వీట్ చేశారు.

ఆచార్య ఎన్‌జి రంగాకు నివాళి అర్పించిన ఉపరాష్ట్రపతివెంకయ్యనాయుడు

కరోనావేళ రాష్ట్రంలో చలిపంజా

అప్రమత్తంగా ఉండాలన్న వైద్యులు

హైదరాబాద్,నవంబర్7(ఆర్ఎన్ఎ): రాష్ట్రంపై చలి పులి పంజా విసురుతోంది. ఈ దశలో అప్రమత్తంగా ఉండాలని వైద్యారోగ్య శాఖ డైరెక్టర్ శ్రీనివాసరావు అన్నారు. కరోనా వేవ్ కొనసాగుతున్న కారణంగా అందరూ అప్రమత్తంగా ఉండాలని కోరుతున్నారు. మరోవైపు పగటి ఉష్ణోగ్రతలు సాధారణంగానే నమోదవుతున్నప్పటికీ.. రాత్రిళ్లు మాత్రం చలి గజగజ వణికిస్తోంది. సాయంత్రం నుంచే చలి పంజా విసురుతోంది. దీంతో ఉష్టణోగ్రతలు గణనీయంగా పడిపోయాయి. గత మూడ్రోజులుగా రాత్రి ఉష్ణోగ్రతలు భారీగా పడిపోతున్నాయి. ఇదే స్థాయిలో కొనసాగితే పగటి ఉష్ణోగ్రతలు సైతం తగ్గుతాయని వాతావరణ శాఖ అభిప్రాయపడుతోంది. గతేడాది ఇదే సమయంలో పగలు, రాత్రి సాధారణ ఉష్ణోగ్రతలే నమోదయ్యాయి.

ప్రస్తుతం రాష్ట్రంలో నమోదవుతున్న ఉష్ణోగ్రతలు చూస్తుంటే ఈసారి చలి తీవ్రత భారీగా ఉండే అవకాశ ముంది. గతేడాదితో పోలిస్తే ప్రస్తుతం దాదాపు 9 డిగ్రీ సెల్సియస్ ఉష్ణోగ్రత తగ్గింది. రాష్ట్రంలో అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదయ్యే ఆదిలాబాద్, మెదక్, హైదరాబాద్, నిజామాబాద్‌లో ఇప్పటికే ఉష్ణోగ్రతలు పతనమయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా వాతావరణ శాఖ 12 కేంద్రాల్లో ఉష్ణోగ్రతలను పరిశీలిస్తోంది. ఇందులో ఖమ్మం మినహా మిగతా 11 కేంద్రాల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు 20 డిగ్రీల్లోపే నమోదు కావడం గమనార్హం. పగటి ఉష్ణోగ్రతలు ప్రస్తుతం 30 డిగ్రీలకు పైబడి నమోదవుతున్నాయి. ఖమ్మంలో గరిష్టంగా 33.6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్‌లో 32 డిగ్రీలకు పైగా గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. సాధారణంగా నవంబర్ నెలాఖరులో చలి తీవ్రత పెరుగుతుంది. కానీ ఈనెల మొదటి వారంలోనే చలి పెరగడంతో ఉష్ణోగ్రతలు భారీగా పతనమయ్యే అవకాశమున్నట్లు వాతావరణ శాఖ అధికారి అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో పలుచోట్ల అత్యల్ప ఉష్ణోగ్రతలు శుక్రవారం నమోదయ్యాయి. ఆదిలాబాద్ జిల్లా బేల మండలంలో అత్యల్పంగా 10.3 డిగ్రీ సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. నిర్మల్ జిల్లా కుబీర్‌లో 10.6 డిగ్రీలు, వికారాబాద్ జిల్లా మోమిన్‌పేట్, ఆసిఫాబాద్ జిల్లా తిర్యాణిలో 11.3 డిగ్రీలు, సంగారెడ్డి జిల్లా న్యాల్కల్‌లో 11.5 డిగ్రీలు, కామారెడ్డి జిల్లా మధూర్‌లో 11.7 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోద య్యాయి. నిజామాబాద్ జిల్లా బోధన్, సంగారెడ్డి జిల్లా కోహిర్‌లో 12 డిగ్రీల చొప్పున రికార్డయ్యాయి. అయితే గత సంవత్సరం రాష్ట్రంలో సాధారణ వర్షాలే కురిశాయి. కానీ ఈసారి చాలా జిల్లాల్లో భారీ వర్షాలు కురిశాయి. దాదాపు 18 జిల్లాల్లో అతిభారీ వర్షపాతం, 9 జిల్లాల్లో భారీ వర్షపాతం, మరో 6 జిల్లాల్లో సాధారణ వర్షపాతం నమోదైంది. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు అన్ని చెరువులు, కుంటలు నిండు కుండలా మారాయి. భూగర్భ జలాలు సైతం భారీగా పెరిగాయి. ఈ పరిస్థితులతోనే ఉష్ణోగ్రతల నమోదులో భారీ వ్యత్యాసం కనిపిస్తోంది.

జో బిడెన్‌కే వైట్‌హౌజ్ ఛాన్స్

కాక రేపుతోన్న అధ్యక్ష ఎన్నికలు
గంటగంటకు సమీకరణాలు మారుతున్న
269..మ్యాజిక్ ఫిగర్‌తో ఒక్క ఓటు దూరంలో జోబిడెన్
జార్జియాలోనూ ట్రంప్‌కు ఎదురుదెబ్బ.!

వాషింగ్టన్,నవంబర్7(ఆర్ఎన్ఎ): అమెరికా అధ్యక్ష ఎన్నికల వేడి కాకరేపుతోంది. గంటగంటకు సమీకరణాలు మారుతున్నాయి. ప్రస్తుతం ట్రంప్ కంటే జోబిడెన్ ముందంజలో ఉన్నారు. 28 సంవత్సరాల తర్వాత ఒక డెమొక్రాటిక్ అభ్యర్థి జార్జియా రాష్ట్రంలో లీడ్ లోకి రావడం విశేషం. జార్జియా రాష్ట్రం రిపబ్లికన్ లకు పెట్టని కోట.. అక్కడ ప్రతిసారి రిపబ్లికన్లే గెలుస్తుంటారు. కానీ చివరిసారిగా 1992 లో బిల్ క్లింటన్ ఆ రికార్డును బ్రేక్ చేశాడు.. తాజాగా డెమొక్రాటిక్ అభ్యర్థి జో బిడెన్ జార్జియాలో కొద్దిపాటి ఆధిక్యత సాధించడం విశేషం. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కంటే ముందంజలో ఉన్నారు. జార్జియాలో ఉన్న 16 ఎలక్ట్రోరల్ ఓట్లను జోబిడెన్ పొందితే ఇక అధ్యక్షుడు అవ్వడం ఖాయం. తాజాగా జార్జియా రాష్ట్రంలో లెక్కిస్తున్న ఓట్లలో జోబిడెన్ 917 ఓట్ల తేడాతో ముందంజలో ఉన్నాడు. బిడెన్ జార్జియాను గెలుచుకుంటే అతని ఎలక్ట్రోరల్ ఓట్ల సంఖ్య 269కు చేరుతుంది. మరో ఒక్క ఓటు వస్తే ఇక అధ్యక్షుడు అయిపోయినట్టే. అమెరికా అధ్ యక్షుడిగా కావాలంటే మ్యాజిక్ ఫిగర్ 270. ట్రంప్ ప్రస్తుతం.. 214 ఎలక్ట్రోరల్ ఓట్లతో వెనుకబడ్డాడు. 270 ఓట్లకు చేరుకోవడానికి జార్జియాలో గెలుపు ట్రంప్ కు అత్యవస రంగా మారింది. కానీ సమీకరణాలు చూ స్తే జార్జియాలో ట్రంప్ ను బిడెన్ ఓడించడం పక్కాగా కనిపిస్తోంది. రిపబ్లికన్లు ఇక్కడ పట్టు కోల్పోయే సూచనలు పక్కాగా కనిపిస్తున్నాయి. చట్టం ఆధారంగా జార్జియా లో బిడెన్ ÷-ఖట్రంప్ మధ్య ఓట్ల శాతం మార్జిన్ కంటే సగం కంటే తక్కువగా ఉంటే రీకౌంట్ అభ్యర్థించవచ్చు. ఇక్కడ ఏం జరుగుతుందనే త్వరలోనే తేలనుంది. అమె రికా అధ్యక్ష ఎన్నికల ఫలితాల తరువాత డొనాల్డ్ ట్రంప్ కు షాకులుమీద షాకులు తగులుతున్నాయి. సాక్షాత్తూ అగ్రరాజ్య అధ్యక్షుడు ఎన్నికల అనంతరం తొలిసారి ప్రత్యక్ష ప్రసారం ద్వారా మాట్లాడుతుండగా, పలు టీవీ చానళ్లు, ఆ ప్రసారాన్ని మధ్యలోనే నిలిపివేశాయి. ఈ కార్యక్రమం 17 నిమిషాల పాటు ప్రత్యక్ష ప్రసారం చేసిన అనంతరం ఎంఎస్ఎన్బీసీ యాంకర్ బ్రియా న్ విలియమ్స్ కల్పించుకుని, ఓకే మనం ఇప్పుడు అధ్యక్షుడి ప్రసంగానికి అంతరాయం కల్పించాల్సిన తప్పనిసరి పరిస్థితుల్లో ఉన్నామంటూ ముగిస్తే, ఎన్బీసీ, ఏబీసీ న్యూస్ వంటి టీవీ చానెళ్లు సైతం ట్రంప్ లైవ్ ¬పరేజ్ ని నిలిపివేశాయి. మరో అడుగు ముం దుకేసిన సీఎన్ఎన్ యాంకర్ జేక్ టాపర్.. ఇది ఎంత దురదష్టకరమైన రాత్రి? అమెరి కా అధ్యక్షుడే స్వయంగా ప్రజలపై విమర్శలు గుప్పిస్తున్నారు. అబద్ధాల మీద అబద్ధాలు చెబుతన్నారు.. దీనికి ఒక్క సాక్ష్య ం కూడా లేదంటూ వ్యాఖ్యానించడం విశేష ం. ఇది లా ఉంటే, ఎన్నికల ఫలితాల్లో భాగ ంగా జార్జియా కౌంటింగ్ చివరి దశకు వచ్చి ంది. అక్కడ కూడా ట్రంప్ మెజార్టీ తగ్గుతోంది. నెవాడా, జార్జియా లలో ఏది ఓడిపో యినా ఇక ట్రంప్ ఇంటికే పరిమితం కావాల్సిందే.

నెరవేరని సొంతింటి కల

పెద్దనోట్ల రద్దు, కరోనాతో కుదేలు

న్యూఢిల్లీ,నవంబర్7(ఆర్ఎన్ఎ): పెద్దనోట్ల రద్దుతో రియల్ ఎస్టేట్ కొనుగోళ్లలో పారదర్శకత ఉంటుందని, సామాన్యులకు ధరలు అందుబాటులోకి వస్తాయని కేంద్రం అప్పట్లో ఊదరగొట్టింది. పెద్దనోట్ల రద్దు తరవాత పరిణామాలు, జిఎస్టీ కారణంగా రియల్ రంగం పేదలు, సామాన్యులకు అందనంతగా పెరిగిపోయింది. సొంతింటి కల నిజం కాదని తేలిపోయింది. ఇటీవల కరోనాతో మరోమారు ఆర్థిక రంగం చిన్నాభిన్నం కావడంతో గృహనిర్మాణ రంగం వ్యయం విపరీతంగా పెరిగింది. దీంతో సామాన్యులకు సొంతిల్లు సమకూర్చుకోవాలన్న కల నెరవేరడం లేదు. రియల్ రంగంలో విపరీతమైన పెరుగుదల సామాన్య, మధ్య తరగతి ప్రజలకు శరాఘాతంగా మారింది. ఏదైనా ఫ్లాట్ లేదా ఇల్లు కొనుగోలు చేసేవారు పూర్తి మొత్తానికి లెక్కలు చూపడమన్నది జరగడంలేదు. ప్రభుత్వ విలువ ప్రకారం బ్యాంకు ద్వారా కొంత చెల్లించి, అనధికారికంగా మిగతా మొత్తాన్ని నగదుగా తీసుకోవటం సర్వసాధారణంగా జరుగుతోంది. ఇది ప్రతి ఒక్కరికి అనుభవమే. ఆస్తుల క్రయ విక్రయాల్లో, అధిక విలువ కొనుగోళ్లలో, ఆభరణాల కొనుగోళ్లలో ఇప్పటి వరకూ నగదు చెలామణి ఎక్కువగా ఉంటోంది. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో రియల్ ఎస్టేట్ లావాదేవీల్లో నగదు పాత్ర తగ్గిపోతుందని, బ్యాంకుల ద్వారానే అధికారికంగా చెల్లించే మొత్తం పెరుగు తుందని ప్రభుత్వం భావించింది. ఇలాంటి లావాదేవీల వలన చాలావరకు బ్లాక్‌మనీ చెలామణి అవుతోంది. ఎప్పటికీ ప్రభుత్వ లెక్కల్లోకి రాకుండా ఉండిపోతోంది. దీనిపై ప్రభుత్వానికి పన్ను ఆదాయం లేకపోగా, ఎప్పటికీ ఇది నల్లధనం చెలామణికి ఒక మార్గంగా నిలిచిపోయింది. అయితే పైసాపైసా కూడబెట్టుకున్న వారు కొంత నగదు రూపంలో చెల్లిస్తున్నారు. దీనికి లెక్కలు ఎలా చూపుతారన్నది ఇక్కడ ప్రశ్న. ఇక్కడ వినియోగదారులకు రక్షణ చర్యలు అవసరం. అలాగే రిజస్ట్రేషన్లు, జిఎస్టీ తదితరాలు తడిసి మోపెడు అవుతున్న దశలో వాటిని ఎలా నిరోధిస్తారన్న దానికి సమాధానం లేదు. ఆభరణాల వ్యాపారంలోనూ ఇదే పరిస్థితి ఉంది. తాత్కాలికంగా ఈ పరిణామం ఈ రెండు వ్యాపార రంగాలకు కొంత నష్టం చేసే అవకాశం ఉన్నా ఆర్థికంగా దేశానికి మంచిదని నిపుణులు చెబుతున్నా అలాంటి అవకాశాలు రాలేదు. రియల్ రంగంలో జిఎస్టీ వస్తే ఇక గృహాల కొనుగోలు మరింత భారం కానుంది. ఇప్పటికే పెరిగిన ధరలు సొంతింటి ఆశలపై నీళ్లు చల్లాయి. దీనికితోడు కరోనా కారణంగా అన్ని రంగాల్లో ధరలు మోత మోగిస్తున్నాయి. రియల్ ధరలు దిగివస్తాయని భావించిన వారికి నిరాశే ఎదురయ్యింది.

డబ్బులతో గ్రేటర్ ఎన్నికల్లో ఓట్ల కొనుగోలు

ఓటుకు పదివేలు జమ చేస్తున్నారు
బిజెపి ఎమ్మెల్యే రాజాసింగ్ ఆరోపణ

హైదరాబాద్,నవంబర్7(ఆర్ఎన్ఎ): గ్రేటర్ ఎన్నికల్లో అధికార టీఆర్ఎస్ పార్టీ ఓటుకు 10వేలు పంచుతుందని తెలంగాణ బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ జోస్యం చెప్పారు. ఇప్పటి నుంచే టిఆర్ఎస్ ఇలాంటి చర్యలకు పూనుకుందన్నారు. మీడియాతో మాట్లాడిన ఆయన.. కేసీఆర్ సర్కార్‌పై తీవ్ర విమర్శలు గుప్పించారు. వరద వచ్చిన ప్రాంతాల్లో చాలామందికి ఆర్థిక సహాయం అందించడంలో టీఆర్ఎస్ విఫలమైందని ఆరోపించారు. వరద బాధితుల ఇల్లు కూలితే లక్ష రూపాయిలు, ఇల్లు ధ్వంసమైతే 50వేలు, ఇల్లు నీటమునిగితే 10వేల రూపాయిలు ఇస్తానని ముఖ్యమంత్రి కేసీఆర్ గొప్పగా చెప్పుకున్నారని.. అయితే అవన్నీ ఏ జీఓ ప్రకారం ఇస్తున్నారో చెప్పాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. అలాగే వరదబాధితుల డబ్బులను అధికార పార్టీవారు పంచుకుంటున్నారని అన్నారు. ఇప్పటికి నీటిలో ఉన్న ప్రాంతాలను, కూలిపోయిన ఇళ్లను తొలగించడంతో పూర్తిగా విఫలమైందని రాజాసింగ్ ఆరోపించారు. రూ. 10వేల రూపాయలు కేవలం టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల ఇళ్లకే వెళ్తున్నాయన్నారు. పూసల్ బస్తీకి చెందిన వాళ్ళు తమకు రూ.10 వేలు రాలేదని తనకు ఫిర్యాదు పత్రాలు ఇచ్చారని ఎమ్మెల్యే తెలిపారు. రానున్న జీఎచ్ఎంసీ ఎన్నికల్లో ఒక్కరు కూడా టీఆర్ఎస్‌కు ఓట్లు వేయొద్దని నగర ప్రజలకు రాజాసింగ్ పిలుపునిచ్చారు. కొందరు నేతలు తనపై కావాలనే బురదజల్లి దుష్ప్రచారం చేస్తున్నారని రాజాసింగ్ వెల్లడించారు. అయితే ఆ నేతలు ఎవరనే విషయం చెప్పడానికి మాత్రం ఎమ్మెల్యే సాహసించలేదు.

రానున్న జీఎచ్ఎంసీ ఎన్నికల్లో ఒక్కరు కూడా టీఆర్ఎస్‌కు ఓట్లు వేయొద్దన్నారు.

రాష్ట్రంలో నడుస్తున్నది రైతు రాజ్యం : మంత్రి ఎర్రబెల్లి

మహబూబాబాద్, నవంబర్ 7: సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రంలో రైతు రాజ్యం నడుస్తోందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. పెద్ద వంగర మండల కేంద్రంలో సెర్ప్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం, మక్కల కొనుగోలు కేంద్రాలను మంత్రి ప్రారంభించారు. అనంతరం చిన్న వంగర గ్రామంలో కొబ్బరికాయ కొట్టి కల్లాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ రైతును రాజుగా చేసే లక్ష్యంతో సీఎం కేసీఆర్ పాలన సాగిస్తున్నారని, ఇందుకు అనుగుణంగా దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో పథకాలు అమలు చేస్తున్నారన్నారు. 24 గంటల కరెంటు, రైతుబంధు, రైతుబీమా, రుణమాఫీ, పంటల కొనుగోలు వంటి రైతు సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని చెప్పారు.

ఇంత నిబద్ధతతో పని చేస్తున్న సీఎం దేశంలో ఎక్కడా లేరన్నారు. రాష్ట్రంలో కోటిన్నర ఎకరాల్లో సాగు జరిగిందని, గతంలో పోలిస్తే మూడు రెట్లు అధికమని తెలిపారు. పెద్ద మొత్తంలో దిగుబడులను మహమ్మారి సమయంలో ప్రభుత్వం కొనుగోలు చేయాలని నిర్ణయించడం సాహసోపేతమేనని, అలాంటి సీఎం మనకు ఉండడం అదృష్టమన్నారు. ఆఖరు గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, ధాన్యాన్ని తేమ, తాలు లేకుండా మార్కెట్లకు తేవాలని, ఇచ్చిన టోకెన్లు, నిర్ణీత తేదీల్లో మాత్రమే తేవాలని సూచించారు. మార్కెట్లకు వచ్చి రైతులు ఆగం కావొద్దని, రైతులకు ఎలాంటి ఇబ్బందుల్లేకుండా కొనుగోలు కేంద్రాలు నడిచేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మహబూబాబాద్ కలెక్టర్ గౌతమ్, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పత్తి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

-సి సి ఐ కొనుగోలు కేంద్రాలలో ప్రభుత్వ మద్దతు ధరకు పత్తి కొనుగోళ్లు
-రైతులు దళారులకు తక్కువ ధరకు పత్తిని అమ్మి మోసపోవద్దు
-కొనుగోలు చేసిన మూడు రోజుల్లోనే రైతుల ఖాతాలోకి డబ్బు
-సి సి ఐ ఎ కొనుగోలు కేంద్రాల ప్రారంభంలో కలెక్టర్ శ్రీ కృష్ణ భాస్కర్
-జెడ్పీ చైర్మన్ అరుణతో కలిసి 3 పత్తి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన కలెక్టర్

రాజన్న సిరిసిల్లా, నవంబర్ 6 (నేటినిజం ప్రతినిధి):రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన పత్తిని ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకు అమ్మే సి సి ఐ కొనుగోలు కేంద్రాలలో అమ్ముకుని ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని, మధ్యవర్తులకు, దళారులకు తక్కువ ధరకు పత్తిని అమ్మి మోసపోవద్దని జిల్లా కలెక్టర్ కృష్ణ భాస్కర్ సూచించారు.

శనివారం ఆయన జిల్లా జెడ్పీ చైర్మన్ ఎన్.అరుణ, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు శ్రీ గడ్డం నర్సయ్య, మార్కెటింగ్ శాఖా అధికారులతో కలిసి కోనరావుపేట మండలం సుద్దాల గ్రామంలోని కావేరి కాటన్ జిన్నింగ్ మిల్, వేములవాడ మండలం నాంపల్లి గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహ ఇండస్ట్రీస్, సంకెపెల్లి గ్రామంలోని శ్రీ లక్ష్మీ ఇండస్ట్రీస్ లలో ఏర్పాటు చేసిన సి సి ఐ పత్తి కొనుగోలు కేంద్రాలను ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మన జిల్లాలోని 57,219 మంది రైతులు 98,702 ఎకరాలలో పత్తి పంట సాగు చేయడం జరిగిందని, వ్యవసాయ అధికారులు అంచనా ప్రకారం 9,88,300 క్వింటాళ్ల పత్తి దిగుబడి వచ్చే అవకాశం ఉందని, ఆ దిశగా ఏర్పాట్లు చేశామని తెలిపారు. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వారి ద్వారా ఏర్పాటు చేసిన ఈ కొనుగోలు కేంద్రాలలో రైతులు తాము పండించిన పత్తిని విక్రయించుకొని ప్రభుత్వం సూచించిన మద్దతు ధరను పొందాలని కోరారు. పత్తి పింజ పొడవు ఉన్న పత్తికి ఒక క్వింటాల్ కు ప్రభుత్వం కనీస మద్దతు ధర 5,825/- రూపాయలు, పింజ చిన్నగా ఉన్న పత్తికి ఒక క్వింటాల్ కు 5,725/- రూపాయలుగా ప్రభుత్వం ప్రకటించిందని, రైతులు మధ్యవర్తులు, దళారులకు తాము పండించిన పత్తిని అమ్మకుండా ఇట్టి సి సి ఐ కొనుగోలు కేంద్రాలలో పత్తిని విక్రయించి ఈ అవకా

రేడియాలజీకి పునాది ఎక్స్-రే వికిరణాల ఆవిష్కరణ

08 నవంబర్ 1895 రోజున 'ప్రొఫెసర్ విల్‌హెమ్ కాన్‌రాడ్ రాంటిజెన్' అవిష్కరించిన ఎక్స్-రే (చీ-రే) వికిరణాల ఫలితంగా ప్రపంచ వైద్యరంగంలో రోగ నిర్ధారణ మరియు చికిత్స అందించడంలో విప్లవాత్మక మార్పులు చోటు చేసుకున్నాయి. ఎక్స్-రే వికిరణాలను కనుగొన్న సందర్భానికి గుర్తుగా 2007 నుంచి ప్రతియేటా 08 నవంబర్ రోజున "ప్రపంచ రేడియోగ్రఫీ దినం" పాటించుట ఆనవాయితీగా మారింది. విద్యుదయస్కాంత వికిరణాలలో శక్తివంతమైన వికిరణాలుగా ఎక్స్-రే(చీ-వికిరణాలు)లకు ప్రాధాన్యత ఉన్నది. అధిక శక్తిగల వికిరణాల సహాయంతో పలు ధర్మాలను వివరించే ప్రక్రియను రేడియోగ్రఫీ అని, ఆ రంగంలో కృషి చేసే నిపుణులను రేడియోగ్రాఫర్స్ అని పిలుస్తారు. రేడియేషన్ సహాయంతో రోగ నిర్ధారణ మరియు ఆధునిక ఆరోగ్య పరిరక్షణ చేయడంతో అనేక అనారోగ్యాలను సునాయాసంగా నయం చేయడం జరుగుతున్నది. రేడియేషన్ సహాయంతో వైద్యం చేసే విభాగంగా రేడియాలజీకి నేడు మంచి గుర్తింపు ఉన్నది. రేడియాలజీలో ఎక్స్-రే కిరణాలు, యంఆర్ఐ స్కాన్, అల్ట్రా సౌండ్, సిటీ స్కాన్ లాంటి పలు సాంకేతిక పరికరాలను వినియోగించి రోగ నిర్ధారణ చేయడం జరుగుతున్నది. 08 నవంబర్ 2012 నుండి రేడియాలజీ సంఘాలు 'అంతర్జాతీయ రేడియాలజీ దినం' కూడా నిర్వహించుట జరుగుచున్నది.

ప్రఖ్యాత భౌతిక శాస్త్రవేత్త వెల్‌హమ్ రాంటిజెన్ జర్మనీలో 27 మార్చి 1845న జన్మించి, విద్యాభ్యాసం జర్మనీలో మరియు నెదర్‌లాండ్‌లో కొనసాగింది. 1865లో స్విజ్జర్‌లాండ్‌లో పాలిటెక్నిక్ మరియు మెకానికల్ ఇంజనీరింగ్ డిగ్రీ పూర్తి చేశారు. 1869లో పిహెచ్‌డి పట్టాను పొందిన రాంటిజెన్, తరువాత తన గురువుతో కలిసి పరిశోధనలు కొనసాగించారు. 1895లో కాథోడ్ కిరణాల ధర్మాలను శోధిస్తూనే, 08 నవంబర్ 1895న విప్లవాత్మక నూతన వికిరణాలను అనుకోకుండా కనుగొనడం జరిగింది. రాంటిజెన్ గమనించిన ఆ కొత్త వికిరణాల స్వభావ స్వరూపాలు తెలియని కారణంగా వాటిని చీ- వికిరణాలుగా (గణితంలో తెలియని రాశిని చీ అన్నట్లు) నామకరణం చేశాడు. అనేక ఘన పదార్థాల నుండి చొచ్చుకొని పోగలిగే శక్తివంతమైన ఎక్స్-కిరణాలు, మానవశరీరం నుండి కూడా చొచ్చుకొని పోతూ, వ్యక్తి ఎముకల చిత్రాన్ని ప్రదర్శించ గలగడం అద్భుత ఆవిష్కరణగా నిలిచిపోయింది. ప్రప్రథమంగా 27 డిసెంబర్ 1895న రాంటిజెన్ సతీమణి బెర్తా చేతి ఎక్స్-రేను తీయడం ఓ భవిష్యత్తు ప్రభంజనానికి నాంది పలికింది. ఈ అత్యద్భుత ఆవిష్కరణను గుర్తించి 1901లో భౌతికశాస్త్ర నోబెల్ బహుమతిని రాంటిజెన్‌కు ప్రదానం చేయడం జరిగింది. రాంటిజెన్ 78వ యేట 10 ఫిబ్రవరి 1923న పెద్ద ప్రేగు క్యాన్సర్‌తో కన్ను మూశారు.

ప్రస్తుత రేడియాలజీకి నాందిగా ఎక్స్-రే వికిరణాల ఆవిష్కరణ నిలిచింది. రాంటిజెన్ కృషికి అబ్బుర పడిన శాస్త్రవిజ్ఞాన సమాజం పరమాణు సంఖ్య 111 కలిగిన రసాయన మూలకానికి 'రాంటిజెనియమ్'గా నామకరణం చేయబడింది. రేడియేషన్ ప్రభావ ప్రమాణాలు, చంద్రమండల క్రేటర్ మరియు అంటార్కిటికా పర్వతానికి కూడా రాంటిజెన్ పేరు పెట్టడం ద్వారా తన విశేష కృషిని గుర్తించినట్లు అయ్యింది. వైద్యరంగంలో విస్తారంగా వినియోగించే ఎక్స్-రే కిరణాలకు అధికంగా లోనైతే శరీరానికి ప్రమాదకారిగా కూడా పరిణమిస్తుంది. 125 సంవత్సరాల క్రితం రాంటిజెన్ కనుగొన్న ఎక్స్-కిరణాలు నేటికీ వైద్యరంగంలో రోగ నిర్ధారణ ప్రక్రియలో ప్రధానమైన ఉపకరణంగా ఉపయోగపడుతున్నది. రాంటిజెన్ లాంటి ప్రపంచ ప్రఖ్యాత శాస్త్రవేత్త జీవితం నేటి యువ శాస్త్రవేత్తలకు ఆదర్శం కావాలని ఆశిద్దాం.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

కోవిడ్ నిబంధనల మేరకు పాఠశాలలు

అమలు తీరును పరిశీలించిన డిఇవో

విశాఖపట్నం,నవంబర్7(ఆర్ఎన్ఎ): జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో కోవిడ్ నిబంధనలు అమలు జరిగేలా చర్యలు చేపట్టారు. పాఠశాల ప్రారంభానికి ముందే ప్రతి విద్యార్థి చేతులు శానిటేషన్‌తో శుభ్రం చేసుకున్న తర్వాతే లోపలికి అనుమతిస్తారు. అదే సమయంలో ఉపాధ్యాయులు ప్రతి విద్యార్థి టెంపరేచర్‌ను కూడా పరీక్షిస్తారు. అనుమానిత లక్షణాలు ఉంటే దగ్గరలో ఉన్న ప్రాథమిక వైద్య కేంద్రానికి కూడా తల్లిదండ్రుల ద్వారా తీసుకువెళ్లే ఏర్పాట్లు కూడా చేశారు. జిల్లాలోని 942 ప్రభుత్వ పాఠశాలలో ఈ చర్యలు చేపట్టారు. తాజా అంచనాల బట్టి దాదాపు 98 వేల మంది విద్యార్థులు సగటున ప్రతి రోజు తరగతులకు హాజరవుతున్నట్టు విద్యాశాఖ చెబుతోంది. అదే సమయంలో ప్రతి ఉపాధ్యాయుడు కూడా ఇప్పటికే వివిధ పరీక్షలు నిర్వహించనున్నారు. ఇక అనుమానిత లక్షణాలు ఉంటే వెంటనే పరీక్షలు నిర్వహించుకోవాలని కూడా అధికారులు ఆదేశించారు. ప్రతిరోజు కోవిడ్ నిబంధనల అమలుపై జిల్లా విద్యాశాఖ అధికారి తనిఖీలు నిర్వహిస్తున్నారు. శనివారం ఉదయం పెందుర్తి జిల్లా పరిషత్ పాఠశాలలో డీఈవో లింగేశ్వర రెడ్డి తనిఖీలు చేపట్టి కోవిడ్ నిబంధనలు అమలు తీరుపై ఆరా తీశారు.

ఆర్టీసికి రవాణారంగంలో కీలక మలుపు

హైదరాబాద్,నవంబర్7(ఆర్ఎన్ఎ): ఆర్టీసికి మంచి అవకాశం దక్కింది. ఇటీవలే కార్గో సర్వీసుల్లోకి వెళ్లిన ఆర్టీసి జిఎంఆర్‌తో ఒప్పందం కుదుర్చుకుంది. దీంతో దానికి మంచి ఆర్డర్లు రానున్నాయి. ఈ మేరకు టీఎస్ఆర్‌టీసీతో జీఎంఆర్ ఎయిర్ కార్గో ఒప్పందం కుదుర్చుకుంది. జీఎంఆర్ ఎయిర్ కార్గో ,ఏరోస్పేస్ ఇంజనీరింగ్ లిమిటెడ్ (జీఏసీఎఈఎల్) డివిజన్‌కు చెందిన జీఎంఆర్ హైదరాబాద్ ఎయిర్ కార్గో (జీహెచ్ఏసీ) శనివారం తెలంగాణ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ (టీఎస్ఆర్‌టీసీ)తో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఫస్ట్ మైల్ అదేవిధంగా లాస్ట్ మైల్ కార్గో బస్ ఫీడర్ సర్వీస్ (బీఎఫ్ఎస్) ప్రారంభించడం ద్వారా అంతర్జాతీయ ఎగుమతులను, దిగుమతులను సంయుక్తంగా ప్రోత్సహించనున్నారు. ఈ చర్య జీఎంఆర్ హైదరాబాద్ ఎయిర్ కార్గో టెర్మినల్‌ను తెలంగాణతో పాటు పొరుగు రాష్ట్రాలకు అనుసంధానిస్తుంది. రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సమక్షంలో జీఎంఆర్ హైదరాబాద్ ఎయిర్ కార్గో సీఈవో సౌరభ్ కుమార్, ప్రిన్సిపల్ సెక్రటరీ, టీఎస్ఆర్‌టీసీ మేనేజింగ్ డైరెక్టర్ సునీల్ శర్మ ఒప్పందంపై సంతకాలు చేశారు. జీఎంఆర్ హైదరాబాద్ ఎయిర్ కార్గో భారతదేశపు ప్రముఖ ఆధునిక ఎయిర్ కార్గో టెర్మినల్‌లో ఒకటి. వివిధ రకాల సరుకులను చేరవేడంలో సకల సదుపాయాలను కలిగిఉంది. ఫార్మా, వ్యాక్సిన్లు, పెరిషబుల్స్, ఏరోస్పేస్, ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్ గూడ్స్ వంటి సరుకులను నిర్వహించడంలో జీహెచ్ఏసీ ప్రత్యేకతను కలిగి ఉంది. అంతర్జాతీయ కనెక్టివిటీ ఎంపికలతో జీహెచ్ఏసీ దేశంలోని దక్షిణ-మధ్య ప్రాంతాన్ని ప్రపంచవ్యాప్తంగా 200 గమ్య స్థానాలకు అనుసంధానించే ఒక గేట్‌వే అని సంస్థ అధికారిక ప్రకటనలో తెలిపింది. అవగాహన ఒప్పందం ప్రకారం.. జీఎంఆర్ హైదరాబాద్ ఎయిర్ కార్గో టెర్మినల్‌కు టీఎస్ఆర్‌టీసీ మొదటి మైల్ పిక్-అప్, డెలివరీ సేవలను ప్రారంభించనుంది. అదేవిధంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడులోని ప్రాంతాలకు హైదరాబాద్ విమానాశ్రయంలో ల్యాండింగ్ అయ్యే అంతర్జాతీయ దిగుమతి రవాణాకు లాస్ట్ మైల్ కనెక్టివిటీని అందిస్తుంది. ఒప్పందం ప్రకారం.. కీ ఫీడర్, డెలివరీ మార్గాలను కవర్ చేసే కార్గో బస్ సేవలను జీఎంఆర్ కార్గో ప్రారంభిస్తుంది. జీఎంఆర్ కార్గో బుకింగ్, డెలివరీ సంబంధిత సేవల కోసం కార్గో ట్రేడ్ కోసం ఎంపికచేసిన కార్గో టెర్మినల్స్ వద్ద టీఎస్ఆర్‌టీసీ కౌంటర్లను కూడా తెరవనుంది. ఈ కార్యక్రమంలో జీఎంఆర్ ఎయిర్‌పోర్ట్స్ ఈడీ-సౌత్ అండ్ సీబవో ఎస్‌జీకే కిశోర్, టీఎస్ఆర్‌టీసీ పార్సిల్, కొరియర్ అండ్ కార్గో సర్వీసెస్ స్పెషల్ ఆఫీసర్ ఎస్. కృష్ణకాంత్, ఎయిర్ కార్గో ఏజెంట్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ రీజియన్ చైర్మన్ తులసి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీతో జిఎంఆర్ కార్గో ఒప్పందం

మంత్రి పువ్వాడ సమక్షంలో ఎంవోయూ

దేరాబాబాకు ఒకరోజు పెరోల్

అనారోగ్యంతో ఉన్న తల్లిని చూసేందుకు అనుమతి

రహస్యంగా కాన్వాయ్‌లో తరలించిన పోలీసులు

చండీఘడ్,నవంబర్7(ఆర్ఎన్ఎ): లైంగికదాడి, హత్య కేసుల్లో దోషి దేరా సచ్చా సౌదా చీఫ్ గుర్మీత్ రామ్ రహీమ్ బాబాకు రహస్యంగా పెరోల్ మంజూరైంది. ఒకరోజు పెరోల్‌పై బాబా బయటకు వచ్చారు. అనారోగ్యంతో ఉన్న తన తల్లిని చూడటానికి రామ్ రహీమ్‌కు గత నెల 24 న పెరోల్ మంజూరు చేశారు. వివాదాస్పద బాబాకు పెరోల్ లభించి బయటకు రావడంపై మీడియాకు కూడా తెలియకుండా హర్యానా ప్రభుత్వం జాగ్రత్తపడింది. సాయుధ కారులో జైలు నుంచి గుర్గావ్‌లోని దవాఖానలో చికిత్స పొందుతున్న తన తల్లిని పరామర్శించారు. ఒక పెద్ద పోలీసు కాన్వాయ్ కూడా భద్రతలో పాల్గొన్నది. నిబంధన ప్రకారమే ఆయనకు పెరోల్ లభించిందని జైళ్ల శాఖ మంత్రి రంజిత్ సింగ్ చౌతాలా చెప్పారు. గుర్మీత్ రామ్ రహీమ్ బాబా 2017 ఆగస్టు 25 నుంచి రోహతక్ జైలులో ఉన్నారు. లైంగికదాడి, జర్నలిస్ట్ రాంచంద్ర ఛత్రపతి హత్యకు సంబంధించి రామ్ రహీమ్‌ను కోర్టు దోషిగా నిర్ధారించింది. గతంలో పలుసార్లు పెరోల్ కోసం పిటిషన్ పెట్టుకున్నప్పటికీ అనుమతి లభించలేదు. అనారోగ్యంతో ఉన్న తన తల్లిని కడసారి చూసేందుకు అనుమతించాలని కోరగా గత నెల 24 న పెరోల్ మంజూరయింది. ఒకరోజు బయటకు వచ్చేందుకు పెరోల్ లభించడంతో హర్యానా పోలీసులకు చెందిన మూడు బృందాలను మోహరించారు. డెరా చీఫ్‌ను జైలు నుంచి పోలీసు కారులో క్టర్గ÷న్లు అంటించి తీసుకువచ్చారు. గురుగ్రామ్‌లో పోలీసులు కారును దవాఖాన అండర్‌గ్రౌండ్‌లో నిలిపి ఉంచి బాబాను పైకి తీసుకువచ్చారు. బాబా తల్లి చికిత్స పొందుతున్న అంతస్తును పూర్తిగా ఖాళీ చేశారు. రామ్ రహీమ్ బాబాకు పెరోల్ వచ్చిన విషయాన్ని రోహతక్ ఎస్పీ రాహుల్ శర్మ ధ్రువీకరించారు. రామ్ రహీమ్ గుర్గావ్ పర్యటనకు భద్రతా ఏర్పాట్ల కోసం జైలు సూపరింటెండెంట్ నుంచి తనకు వినతి వచ్చిందని ఆయన చెప్పారు. మరోవైపు, శనివారం మధ్యాహ్నం రాష్ట్ర జైలు మంత్రి రంజిత్ సింగ్ చౌతాలా కూడా ఈ విషయంపై వివరణ ఇచ్చారు. అన్ని నియమ నిబంధనలను దృష్టిలో ఉంచుకుని రామ్ రహీమ్‌కు పెరోల్ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. 2002 లో జర్నలిస్ట్ రామ్‌చంద్ర ఛత్రపతి కాల్చి చంపిన కేసులో రామ్ రహీమ్‌ను నిందితుడుగా ఉన్నారు. ఛత్రపతి తన వార్తాపత్రికలో డేరాకు సంబంధించిన వార్తలను ప్రచురించేవాడు. జర్నలిస్ట్ ఛత్రపతి హత్య తరువాత, కుటుంబం కేసు నమోదు చేసి, తరువాత దానిని సీబీఐకి అప్పగించారు. సీబీఐ 2007 లో చార్జిషీట్ దాఖలు చేసి ఛత్రపతి హత్యకు రామ్ రహీమ్ కుట్ర పన్నారని ఆరోపించారు. అంతకుముందు 2017 ఆగస్టు 28 న ఇద్దరు మహిళలపై లైంగికదాడి కేసులో గుర్మీత్ రామ్ రహీమ్‌కు సీబీఐ ప్రత్యేక కోర్టు 20 సంవత్సరాల శిక్ష విధించింది.

పద్మావతి అమ్మవారి ఆలయంలో కోయిల్ అళ్వార్ తిరుమంజనం

తిరుపతి,నవంబర్7(ఆర్ఎన్ఎ): తిరుచానూర్ పద్మావతి అమ్మవారి ఆలయంలో మంగళవారం ఉదయం కోయిల్ అళ్వార్ తిరుమంజనం కార్యక్రమం శాస్త్రోక్తంగా నిర్వహించారు. వార్షిక బ్రహ్మోత్సవాలకు ముందు ఆలయాన్ని శుద్ధి చేయడం ఇక్కడి ఆనవాయితి. తిరుమల తిరుపతి దేవస్థానం కార్యనిర్వాహక అధికారి పి. బసంత్‌కుమార్ ఇతర అధికారులు, ఆలయ అర్చకులు ఆలయ శుద్ధి కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా టీటీడీ జేఈఓ బసంత్ కుమార్ మాట్లాడుతూ.. కరోనా నేపథ్యంలో ఈ ఏడాది బ్రహోత్సవాలను అమ్మవారి ఆశీస్సులతో ఆలయం లోపల ఏకాంతంగా నిర్వహిస్తామని తెలిపారు. ఆలయ పరిసరాల్లోకి ఆలయ సిబ్బంది, అర్చకులకు మాత్రమే అనుమతి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. తిరుచానూర్ ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలను భక్తులు లేకుండా ఏకాంతంగా నిర్వహించడం చరిత్రలో ఇదే తొలిసారి. ఈ సందర్భంగా హైదరాబాద్‌కు చెందిన భక్తులు అడ్డకట్ట శ్రీనివాసులు ఆయన సతీమణి శారద అమ్మవారి ఆలయానికి 12 కర్టెన్లను బహూకరించారు. ఇదిలావుంటే తిరుమల తిరుపతి దేవస్థానం సర్వదర్శనం టోకెన్ల కోటాను పెంచిన విషయం తెలిసిందే. ఈ మేరకు తిరుపతి విష్ణు నివాసం కాంప్లెక్స్‌లో 24 గంటలూ ఉచిత దర్శనం టోకెన్లను నేటి నుంచి టీటీడీ ప్రారంభించింది. రైల్వే స్టేషన్, ఆర్టీసీబస్టాండ్ దగ్గరలో యాత్రీకులకు ఉపయుక్తంగా దర్శనం కౌంటర్‌ను టీటీడీ ఏర్పాటు చేసింది. సర్వదర్శనం టికెట్లను పరిమితంగా మాత్రమే ఇస్తుండటంతో భక్తుల నుంచి నిరసనలు వెల్లువెత్తాయి. దీంతో టీటీడీ సర్వదర్వనం టోకెన్ల కోటాను పెంచుతూ నిర్ణయం తీసుకుంది.

ఘనంగా సి.వి.రామన్ జయంతి వేడుకలు

రాజన్న సిరిసిల్లా, నవంబర్ 6 (నేటినిజం ప్రతినిధి): భారత దేశ తొలి నోబెల్ బహుమతి గ్రహీత సి. వి.రామన్ 132వ, జయంతి వేడుకలను చందుర్తి మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలలో శనివారం ఘనంగా నిర్వహించారు, సందర్భంగా రామన్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు, ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాల చందుర్తి ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ విజ్ఞాన శాస్త్రం లో నోబెల్ బహుమతి పొందిన తొలి భారతీయుడు సి.వి.రామన్. 1930 లో బానిస పాలనలో బ్రతుకుతున్న భారతీయులందరూ గర్వపడేలా సి.వి.రామన్ నోబెల్ బహుమతి గ్రహీత అయ్యారు.

ఆయనలోని పరిశోధనా పటిమను గుర్తించిన కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయం వారు తమ విశ్వవిద్యాలయం లో చేరి ప్రొఫెసర్ గా పనిచేయమన్నారు.

కాని తాను భారతీయుడనని, భారతదేశానికి సేవ చేయదలుచుకున్నానని స్పష్టం చేసి భారతదేశంలో నే ఉండిపోయారు

.ఇది తక్కువ మంది ప్రదర్శించే గొప్ప గుణం. సి.వి.రామన్ సంయుక్త మద్రాసు రాష్ట్రం లోని తిరుచునాపల్లి సమీపంలో నవంబర్ 7, 1888 లో జన్మించారు.ధ్వని, కాంతి అనేవి రామన్ కు ఇష్టమైన అంశాలు.భారతీయ సంగీత ధ్వని వరికరాల మీద పరిశోధనలు చేశారు.సముద్రపు నీరు నీలంగా ఎందుకు ఉంటుందో వివరించాడు. ఈవిధంగా రామన్ ఎఫెక్ట్ అనేది భౌతిక శాస్త్ర పుస్తకాలలో శాశ్వతంగా నిలిచిపోయింది .భారత ప్రభుత్వం వీరిని "భారతరత్న" తో సత్కరించింది." అని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కంటె మల్లయ్య, రమేష్, లక్ష్మీ నారాయణ, దేవరాజు, అనూష తదితరులు పాల్గొన్నారు.

కరోనా కట్టడిలో బిజెపి ప్రభుత్వం విఫలం

ఆర్థిక వ్యవస్థను కుంటుపడేలా చేశారు

నుంచి ప్రజల ప్రాణాలు కాపాడిన సోషలిస్టు దేశాలు

పోలవరాన్ని ముంచింది చంద్రాబాబే

అమరావతిని రియల్ ఎస్టేట్‌గా మార్చారు

సిపీఎం ప్రచార జాతాలో బివి రాఘవులు

విజయవాడ,నవంబర్7(ఆర్ఎన్ఎ): పెట్టుబడిదారి విధానాన్ని అమలు చేసే దేశాలు కరోనా కట్టడి చేయడంలో విఫలమయ్యాయని సీపీఎం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కరోనా కట్టడిలోవిఫలమైందని, ఆర్థిక వ్యవస్థను కుంటుపడేలా చేసిందని మండిపడ్డారు. సోషలిస్టు దేశాలు కరోనా నుంచి ప్రజల ప్రాణాలు కాపాడాయన్నారు. ఇందుకు క్యూబా లాంటి దేశాలే ఉదాహరణ అని పేర్కొన్నారు. నవంబర్ 7 నుంచి 15 వరకు రాష్ట్ర వ్యాప్తంగా సీపీఎం పార్టీ రాజకీయ ప్రచారం నిర్వహించాలన్న నిర్ణయంలో భాగంగా శనివారం విజయవాడలో ప్రచార ప్రారంభ సభ ఏర్పాటు చేశారు. ఈ సభలో రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాబూరావు, వి ఉమామహేశ్వర రావు, కృష్ణమూర్తి పాల్గొన్నారు. అనంతరం క్యాంపెయిన్‌ను బీవీ రాఘవులు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాఘవులు మాట్లాడుతూ.. ప్రపంచ దేశాలలో ఆర్థిక వ్యవస్థ కుప్పకూలిపోయిందన్నారు. భారతదేశం 104 నుంచి సూచి 90కి పడిపోయిందని తెలిపారు. ప్రభుత్వాలు ప్రజలకొనుగోలు శక్తి పెంచాలని సూచించారు. అంబానీ, ఆదాని ఆస్తులు పెరుగుతున్నాయని, ప్రభుత్వ రాయితీలు వారు దోచుకుంటు న్నారని దుయ్యబట్టారు. దేశంలో ఆకలి ఆచావులు పెరిగి పోయాయన్నారు. మత కలహాలు పెరిగి, మహిళలకు రక్షణ కరువైందన్నారు. బీజేపీ కార్మికుల చట్టాలను కాల రాసిందని, రైతులకు గిట్టుబాటు ధర లేకుండా కొత్త చట్టాలు తెచ్చారని విమర్శించారు. బీజేపీ దేశం మొత్తన్ని అమ్మేస్తుందని, కంపెనీలు, రైళ్లను ప్రవేటు పరం చేస్తున్నారని దుయ్యబట్టారు. కార్మికుల, మహిళల, రైతుల,దళితుల, మైనార్టీల హక్కులను బీజేపీ కాలరాసింది. విద్యా వ్యవస్థ నాశనం చేసేలా నూతన విద్యా విధానంలో తెచ్చింది. రాజధాని, పోలవరం డబ్బులు ఎగ్గొట్టాలని చూస్తుంది. రైల్వే జోన్, దుగరాజపట్నం పోర్ట్, వెనుకబడి జిల్లాలకు బుందేల్ కండ్ తరహా ప్యాకేజీ అంశాలలో బీజేపీ చేతులు దులుపుకుంటుంది. బీజేపీ మత కలహాలు సృష్టిస్తోంది. ట్రంప్‌ను అమెరికాలో ప్రజలు మట్టి కరిపించారు. ట్రంప్‌ను మోడీ భుజాన వేసుకుని ప్రచారం చేశారు. రాష్ట్రం బాగు కోరుకునే వారు బీజేపీని వ్యతిరేకించాలి. రాజధానికి 55 వేల ఎకరాలు అవసరం లేదని నాడే చెప్పాం. రాజధానికి 15 వేల ఎకరాలు చాలు. రాజధాని పేరుతో రియలేస్టేట్ వ్యాపారం చేశారు. చంద్రబాబు... చెప్పినా వినలేదు. రైతులు రోడ్డున పడటానికి చంద్రబాబే కారణం. రాజధాని పూర్తి కాకపోవడానికి కారణంగా చంద్రబాబేనని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి పై ప్రభుత్వం దృష్టి పెట్టాలి' అని పేర్కొన్నారు.

ట్రాఫిక్ రూల్స్ పాటిస్తే ప్రమాదాలకు దూరం

ప్రతి ఒక్కరూ అవగాహనతో ముందుకు నడవాలి

రన్ ఫర్ రోడ్ సేఫ్టీ కార్యక్రమంలో హోంమంత్రి మమ్మూద్ అలీ

వరంగల్,నవంబర్7(ఆర్ఎన్ఎ): ప్రతీ ఒక్కరికీ ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన ఉండాలని హోంమంత్రి మహమూద్ అలీ అన్నారు. హైదరాబాద్ సిటీ ట్రాఫిక్ పోలీస్ ఏర్పాటు చేసిన రన్ ఫర్ రోడ్ సేఫ్టీ కార్యక్రమానికి హోంమంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో హైదరాబాద్ సీపీ అంజనీకుమార్, ట్రాఫిక్ పోలీస్ అదనపు కమిషనర్ అనిల్ కుమార్ పాల్గొన్నారు. ట్రాఫిక్, లా అండ్ అర్డర్ విషయంలో పోలీసులు అద్భుతంగా పని చేస్తున్నారని హోంమంత్రి చెప్పారు. హైద్రాబాద్ నగరంలో రోజురోజుకు ట్రాఫిక్ పెరుగుతుందన్నారు. తెలంగాణలో సేఫ్టీ అండ్ సెక్యూరిటి ఉందని ఇతర రాష్ట్రాల వారే అంటున్నారన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నగర అభివృద్ధికి, పోలీస్ శాఖకు అధిక నిధులు కేటాయించారని అన్నారు. ప్రతి రైడర్ ట్రాఫిక్ నిబంధనలను పాటించాలన్నారు. ఇదిలావుంటే వరంగల్ జిల్లాలో నిర్వహించిన వర్చువల్ రన్‌లో 50 పోలీస్‌స్టేషన్లకు చెందిన పోలీసులు పాల్గొన్నారు. రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేందుకు ట్రాఫిక్ పోలీసుల వర్చువల్ రన్ ఫర్ రోడ్ సేఫ్టీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హోంమంత్రి మహమూద్ అలీ మాట్లాడుతూ... హైదరాబాద్‌లో జనాభాతో పాటు ట్రాఫిక్ కూడా పెరుగుతోందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పోలీసులకు ముఖ్య ప్రాధాన్యత ఇచ్చారని... ట్రాఫిక్ పోలీసులు ఎండ అనకా వాన అనకా రోడ్లపై మన కోసం డ్యూటీ చేస్తున్నారన్నారు. వారిని గౌరవించుకోవాలని...ట్రాఫిక్ నియమాలు పాటించాలని తెలిపారు. దేశంలో హైదరాబాద్ పోలీసులకు మంచి పేరు ఉందన్నారు. చిన్న పిల్లలకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వద్దు అంటూ హోంమంత్రి మహమూద్ అలీ కోరారు. హైదరాబాద్ సీపీ అంజనీ కుమార్ మాట్లాడుతూ.. గత 4 సంవత్సరాలలో 40 శాతం రోడ్డు ప్రమాదాలు జరిగాయన్నారు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నియమాలు పాటించాలని కోరారు. రోడ్డు భద్రతపై అవగాహన పెరగడంతో.. సిటీలో యాక్సిడెంట్స్ తగ్గాయని కమిషనర్ అంజనీ కుమార్ అన్నారు.

వరద సాయాన్ని పందికొక్కుల్లా పీక్కు తిన్నారు

పేదలకు అందాల్సిన సాయం టిఆర్ఎస్ జేబుల్లోకి

వరదసాయంపై ఆందోళనకు ఇదిగిన ఎంపి రేవంత్ రెడ్డి

హైదరాబాద్,నవంబర్7(ఆర్ఎన్ఎ): వరదసాయాన్ని టీఆర్ఎస్ నేతలు పందికొక్కుల్లా తింటున్నారని టీఆర్ఎస్ నాయకులపై ఎంపీ రేవంత్‌రెడ్డి మరోసారి మండిపడ్డారు. టీఆర్ఎస్ నాయకులు పేదలను పీక్కుతింటున్నారని, వరదసాయం పంపిణీ నిధుల లెక్క చూపించాలని రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. వరదసాయం పంపిణీ విషయంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అక్రమాలపై కోర్టుకు వెళ్తితే అధికారులు శిక్షార్హులు అవుతారని రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. కూకట్‌పల్లి జీహెచ్ఎంసీ జోనల్ ఆఫీసు ఎదుట రేవంత్‌రెడ్డి ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజమైన బాధితులకు కాకుండా టీఆర్ఎస్ కార్యకర్తలకు, తమకు నచ్చిన వారికి సాయం చేశారని, అందులోనూ కమిషన్లు తీసుకున్నారని ఆయన ఆరోపించారు. అక్రమాలపై తాము లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసి నప్పటికీ జీహెచ్ఎంసీ ఉన్నతాధికారులు పట్టించుకోవడం లేదని రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు. వరదసాయం పంపిణీ నిధుల లెక్క చూపించాలన్నారు. వరదసాయం పంపిణీ విషయంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. అక్రమాలపై కోర్టుకు వెళ్తితే అధికారులు శిక్షార్హులు అవుతారని పేర్కొన్నారు. మరోవైపు వరద సాయం పంపిణీలో అవకతవకలపై తీవ్రస్థాయిలో ఆందోళన వ్యక్తమైంది. వివిధ రాజకీయ పార్టీల నేతలు, బాధితులు రాస్తారోకోలు, ధర్నాలు, నిరసనలు, ర్యాలీలు నిర్వహి ంచారు. దీంతో ప్రభుత్వం పంపిణీ పక్రియను కొన్ని రోజులు నిలిపివేసింది. గురువారం నుంచి మళ్లీ ప్రారంభించింది. అయితే, కొన్ని చోట్ల మాత్రమే పంపిణీ జరగగా, చాలా చోట్ల దాని గురించి ప్రస్తావన లేదు. ఇదిలావుంటే మాదాపూర్ సున్నం చెరువు ప్రాంతాన్ని ఎంపీ రేవంత్‌రెడ్డి పరిశీలించారు. బఫర్‌జోన్‌లో అక్రమ కట్టడాలు జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. టీఆర్ఎస్ ఎమ్మెల్యేల కనుసన్నల్లోనే అక్రమ కట్టడాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం కబ్జాదారులకు అండగా నిలుస్తోం దన్నారు. సున్నం చెరువులో అక్రమ కట్టడా లపై హైకోర్టును ఆశ్రయిస్తానని వ్యాఖ్యానించారు.

ఎసిబి వలలో డిఇ రవీందర్ రెడ్డి

జనగామ,నవంబర్7(ఆర్ఎన్ఎ): ఎసిబి వలలో మరో భారీ తిమింగలం పట్టుబడింది. లంచం తీసుకుంటూ జనగామ జలవనరులశాఖ డీఈ రవీందర్‌రెడ్డి ఏసీబీ అధికారులకు పట్టుపడ్డారు. ఓ కాంట్రాక్టర్ నుంచి లంచం తీసుకుంటూ జనగామ డీఈ రవీందర్‌రెడ్డి అవినీతి నిరోధశాఖ అధికారులకు చిక్కాడు. గుత్తేదారు నుంచి రూ.50వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. కేసు నమోదు చేసిన అధికారులు విచారణ జరుపుతున్నారు. లంచం డిమాండ్ చేయడంతో బాధితులు ఎసిబిని ఆశ్రయించాడు. వారు ఇచ్చిన సూచన మేరకు లంచం ఇవ్వబోతుండగా దొరికిపోయాడు.

కరోనా వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలి

- జిల్లా వైద్యాధికారి సుమన్ మోహన్ రావు

రాజన్